WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం మే 13, 2025


సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 236 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## విజయ సిందూరం

ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి



- పాక్‌లో పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

వివరాలు 2లో..

TV3 CHANNEL

నిరంతరాయంగా

## ఉపగ్రహ పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

## సాహసాలకు సెల్యూట్

సైనికుల పరాక్రమానికి

పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చిన భారత్



- పాకిస్తాన్‌తో చర్చలు అంటే పీవోకే, ఉగ్రవాదంపైనే
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తాం
- పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి అండగ నిలిచాయి
- జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోదీ

2లో..

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నా నన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యా నికి, శాస్త్ర వేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రక టించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ సోమవారం న్యూఢిల్లీలో జాతినుద్దేశించి ప్రసం గించారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నా రు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్ర వాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టా మన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని వివరించారు. అలాగే ఉగ్రవాద కేంద్రా లను సైతం ధ్వంసం చేశామని ఆయన పేర్కొ న్నారు. 100 మంది కరుడుగట్టిన ఉగ్రవాదులను సైతం హతమార్చామని ప్రధాని మోదీ సోదాహ రణగా వివరించారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్ర వాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకి స్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సెల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సెల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌ల ను సైతం ధ్వంసం చేశామన్నారు.

## పాక్, టిబెట్‌లలో భూకంపం

- పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప

తరువాయి 2లో

## ఈటల ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు

- సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు
- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలని సూచన



**హైదరాబాద్, (నినాదం):** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై

తరువాయి 2లో

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడుల
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్

గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ
ఆర్టీ కమిషన్ల నియామకం..
అందాల పోటీలపై వివరణ



**హైదరాబాద్, (నినాదం):** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగా ల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పిం చామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టు బడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నా రు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నా యని వివరించారు. ట్రిలి యన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరు తున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికి



శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొం దించడం గర్వకారణమన్నారు. మైక్రో సాఫ్ట్, కాగ్ని జెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ– దిగ్గ జాలు తమ క్యాంపస్‌లను

తరువాయి 2లో

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవబెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చి బౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది.

తరువాయి 2లో

### ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

- ఆమె అపరకాళిక అని వాజ్‌పేయ్ పొగిడారు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



2

## బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ది లేదు
- మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం
- సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

*బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్క టేనని, లోపాయకారిగా వారి వ్యవహా రాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్దిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడ తారని ఆయన ఆరోపించారు.*



2

**ఖమ్మం, (నినాదం):** ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమ ర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూ పంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగు లేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరి హారం ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

- జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం



2

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

- కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు
- నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి
- నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్

**విజయవాడ, (నినాదం):** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేత లు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ



2

## నర్సుల సేవలు అనన్య సామాన్యం



2

- రోగుల పాలిట వారు మాతృమూర్తులు
- పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్

**గుంటూరు(నినాదం):** వైద్యరంగంలో నర్సులు అంది స్తున్న సేవలు అన న్య సామా న్యమని డిప్యూటీ సిఎం పవన్ కల్యా ణ్ కొనియాడారు. ఫ్లోరె న్స్ నైటిం గేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తు న్నారని పేర్కొన్నారు. నిస్వా ర్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని



## నర్సుల సేవలు అనన్య సామాన్యం

తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు

## పాక్, టిబెట్‌లలో భూకంపం

తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడిరచింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడిరచింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ భౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్ఖ్వా, గిల్గిట్–బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడిరచారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడిరచింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. కాగా ఇటీవల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్‌లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. .

## నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ– 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారత దేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు–, డ్రోన్ –టె–క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది.

## ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

హైదరాబాద్: ప్రస్తుతం భారత్– పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్– పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరుగుతున్న పాకిస్తాన్– ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసింది.. కానీ ఇందిరాగాంధీ ఊరుకోలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నిర్ణయంలో తలదూర్చొద్దని బాహాటంగానే చెప్పారు.. తప్పని పరిస్థితిలో పాకిస్తాన్ ప్రధాని తల వంచారని గుర్తు చేసుకున్నారు. ఇక, అప్పుడు ఇందిరమ్మను అటల్ బిహార్ వాజ్ పాయ్.. అపర కాళీ అని ప్రశంసించారు.. పార్లమెంట్ లో రాజకీయాలకు అతీతంగా వాజ్ పాయి ఇందిరా గాంధీని పొగిడారు అని చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అందరూ ఆమెను అభినందించారని చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ వస్తున్నారంటే.. మూడు రోజుల ముందే సభ పెట్టే స్థలంలో ప్రజలు ఉండే వారు.. నేను చిన్నగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ శాఖకి పోయేవాడ్ని.. మా ఇంట్లో మా అమ్మ దుర్గామాత ఫోటో పక్కన ఇందిరా గాంధీ ఫోటో పెట్టి పూజించేది అన్నారు. గొప్ప కోసం కాదు.. నిజాలు కాబట్టి చెప్తున్నాను అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. ఇక, ఆ రోజుల్లో ఇందిరా గాంధీ అంటే ఇండియా గాంధీ అని పిలిచే వాళ్లు అని టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. అమెరికా వద్దంటే ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపిందని ప్రశ్నించారు. మరోవైపు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ ని విమర్శించడం అంటే కాంగ్రెస్ పార్టీని తిట్టినట్లేనని చెప్పుకొచ్చారు. ప్రతీ పనికి మాలిన మాటలకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదు.. నేను 19 ఏండ్ల క్రితం కౌన్సిలర్ నీ.. అప్పుడు ఈటల ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. నేను రౌడీలకు రౌడీ నీ.. మంచోడికి మంచివాడిని అన్నారు.

# విజయ సింధూరం

**న్యూఢిల్లీ, (నినాదం):** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడిరచారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటు– చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టా నికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామ ని ఎ.కె.భార్తీ వెల్లడిరచారు. మన కౌంట ర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడిరచారు. పాకిస్తాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడిరచారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు– మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధం లో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడిరచలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞా నం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పో రాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కుందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయా రైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిరదని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రి–టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడిరచారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటుబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

**మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం**

మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రెయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు– పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ–జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు– పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ–జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజక వర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014–19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019–2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు– చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు.

ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు– పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు–కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

### హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడు లకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనం లో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీని యర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీ యంగా, అంతర్జాతీయంగా పెట్టు–బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు– తెలుస్తోంది.దీంతో పాటు– ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు– సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు –టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనెబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ...'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనెబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనెబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

## ఈటల ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు

ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ– ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

## సైనికుల పరాక్రమం సాహసాలకు సెల్యూట్

మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఢిల్లీ: ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థా యిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడితే సహించేది లేదని పాకి స్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్‌గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమానికి నా సెల్యూట్. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడు లు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం.

నినాదం

మంగళవారం। తెలంగాణ
13 మే 2025
www.ninadam.co.in

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT : MALKAJGIRI, KUSHAIGUDA
O.S.No. 372 OF 2025
Between:
1.Smt.Surya Kumari Karra, W/o. Subrahmanya Sarma Karra, Aged about 59 years, Occ: Housewife, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District.
2. Arun Karthikeyan Karra, S/o. Subrahmanya Sarma Karra, Aged about 38 years, Occ: Software Employee, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District.
3.Pradeep Phani Kumar Karra, S/o. Subrahmanya Sarma Karra, Aged about 35 years, Occ: Software Employee, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District. ...Plaintiffs
AND
1.The Mandal Revenue Officer, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. The All Concerned ...Defendants
To,
Whom so ever it may All Concerned
Please take notice that the above-named Plaintiffs had filed a suit against the Defendants to declare the Plaintiffs are the legal heirs of Late Mr.Subrahmanya Sarma Karra as LEGAL HEIRS who is missing from on 24-04-2015. The said suit OS.No.372 of 2025 is posted on 09-06-2025 for appearance. If any person(s) is/are having any claim, interest, right, title or objection/s, what so ever, in respect of said matter are hereby noticed to appear either in person or through an advocate with your defense at 10.30 a.m., on the said date i.e., on 09/06/2025 before the Hon'ble II Addl Junior Civil Judge : At: Malkajgiri : Kushaiguda failing which the Suit will be heard and determined ex-parte.
( By order of the Hon'ble Court )
V. Basava Raju, TS 112/07
S. Keshava Rao,
G. Bhuvaneshwari, A. Nirosha,
G.Aditya, Advocates,
Counsel for Plaintiffs
Address for Service: Plot No.1, SCB No. 6-R3-007, Sikh Road, Secunderabad-500009.
Cell: 9989144441

# రేషన్ డీలర్ అవినీతి బాగోతం

- లెక్కల్లో చూపించని చనిపోయిన వ్యక్తుల బియ్యం
- గత రెండు ఏండ్లుగా చనిపోయిన వ్యక్తులకు బియ్యం ఇస్తున్నట్టుగానే రికార్డులు
- లబ్ధిదారులు నిలదీయడంతో బయటపడ్డ బాగోతం

**కోదాడ (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ వారి కళ్లలో ఆనందం చూస్తుంది.కోట్ల రూపాయలు భారం పడుతున్నప్పటికీ ఎక్కడ వెనకడుగు వేయకుండా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తుంది.ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేర్చుతుందని అనుకుంటున్నప్పటికీ కొంతమంది డీలర్లు చేస్తున్న పని వల్ల అప్రతిష్ట మూటగట్టుకోవాల్సి వస్తుంది.దొడ్డు బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు పేదవాడికి ఉపయోగం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది ప్రభుత్వం. ...దీంతో అక్రమ బియ్యం రవాణాకు అడ్డుకట్ట పడుతుంది అని అనుకున్నప్పటికీ కొన్నిచోట్ల మాత్రం దందా ఆగటం లేదు. ఈ దందాలకు కొన్నిచోట్ల డీలర్లే సూత్రధారులుగా కనిపిస్తున్నారు. మరి కొన్నిచోట్ల డీలర్లు తమ తెలివి ఉపయోగించి అధికారులకు తెలియకుండా బియ్యాన్ని బుక్కుతున్నారు .

**ఖానాపురంలో బయటపడ్డ బియ్యం అవినీతి..?!**

వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ప్రతినెల లబ్ధిదారులకు ప్రభుత్వం డీలర్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంది.అంత సక్రమంగా నడిస్తే మనం ఎందుకు మాట్లాడుకుంటాం అసలు కిటుకు అక్కడే ఉంది.గత రెండు మూడు సంవత్సరాలుగా గ్రామంలో కొంతమంది అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందారు.మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి రేషన్ కార్డులో పేర్లు తొలగలేదు. దీంతో వారికి ప్రతినెల బియ్యం సివిల్ సప్లై నుండి వస్తున్నాయి.చనిపోయిన వ్యక్తులు లిస్టును తప్పనిసరిగా ఉన్నతాధికారులకు పంపించి వారికి వస్తున్నటువంటి బియ్యాన్ని తిరిగి సివిల్ సప్లై రిటర్న్ చేయాల్సి ఉంటుంది.కానీ ఇక్కడే రేషన్ డీలర్ తన తెలివి ఉపయోగించి వారికి వస్తున్న బియ్యం తిరిగి పంపించకుండా ఆ బియ్యం కుటుంబ సభ్యులు తీసుకుంటున్నట్లుగా రికార్డులు చూపిస్తూ ఆ బియ్యాన్ని వారికి ఇవ్వకుండా తిరిగి పంపకుండా గత రెండు మూడు సంవత్సరాలుగా బియ్యాన్ని బుక్కుతున్నాడు. సోమవారం గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త చనిపోవడంతో తన ఇద్దరు పిల్లలకు తనకు కలిపి 18 కేజీల బియ్యం రావాల్సి ఉండగా తెలిసింది.ప్రతి నెల కూలి పనికి వెళుతూ ఉండటంతో తమ పిల్లల్ని బియ్యానికి పంపించే దానికని,అలా పంపిస్తున్న క్రమంలో 24 కేజీలకు తూకం ఇచ్చి 6 కేజీలు తీసి 18 కేజీల మాత్రమే మాకు ఇస్తున్నారని తెలిపారు.ఈ విషయం పిల్లలు నాకు చెప్పడంతో సోమవారం నేరుగా నేనే రేషన్ కార్డు తీసుకుని రేషన్ దుకాణానికి వెళ్లానని,డీలర్ 24 కేజీలకు తూకం వేసి 6 కేజీలు తీసి పక్కకు పెట్టడని ఎందుకు పక్కకు పెడుతున్నారని సదరు డీలర్ ను ప్రశ్నించగా, మీ ఆయన చనిపోయాడు కాబట్టి ఆ బియ్యం మీకు రావని డీలర్ చెప్పాడన్నారు. మరి ఆ బియ్యం ఏం చేస్తున్నారంటే పైకి పంపిస్తాం లేకపోతే ఏదో చేస్తాం నీకు అవసరం లేదంటూ నిర్లక్ష్యం సమాధానం చెప్పారని ఆమె వాపోయింది.ఇద్దరికి మధ్య వాదన రావడంతో ఇది గమనించిన మరో గ్రామ మహిళ సైతం నా భర్త కూడా చనిపోయాడు కదా మరి నాకు కూడా ప్రతి నెల బియ్యం తీసి పక్కకు పెడుతున్నారు ఏంటని ప్రశ్నించడంతో ఇతను తిరిగి చనిపోయిన భర్తతో పాటు మొత్తం బియ్యం ఇవ్వాడని తెలిపారు.అంటే ప్రతి నెల చనిపోయిన వ్యక్తుల యొక్క బియ్యం పైకి పంపించకుండా తానే అక్రమంగా అమ్ముకుంటున్నాడని వారు ఆరోపిస్తున్నారు.ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు గ్రామంలో గత గడిచిన రెండు సంవత్సరాల కాలంలో చనిపోయిన వారందరి చనిపోయిన ప్రతి ఒక్కరి యొక్క బియ్యం డీలర్ తిరిగి పంపించకుండా అక్రమంగా వినియోగిస్తున్నారని వారు ఆరోపణలు చేస్తున్నారు.ఈ విషయం ఆ నోట ఈ నోట పడి గ్రామ మొత్తం పాకడంతో గ్రామస్తులు ముక్కున వేలేసుకున్నారు.ఇంత జరుగుతున్న మరి అధికారులకు తెలియదా అంటూ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**మండలం మొత్తం అంతేనా..!**

ఒక ఖానాపురం గ్రామంలోనే కాకుండా అనంతగిరి మండల వ్యాప్తంగా రేషన్ షాపులలో ఇదే తంతు నడుస్తుందని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.అధికారులు పట్టించుకోకపోవడం చనిపోయిన వారిని లిస్ట్ తెప్పించుకోవడంలో పూర్తిస్థాయిలో సివిల్ సప్లై అధికారుల విఫలమయ్యారని తెలుస్తుంది.గతంలో కూడా గొండ్రియాల గ్రామంలో సైతం రేషన్ డీలర్ బియ్యాన్ని అక్రమంగా డబ్బులకు అమ్ముతుండగా నేరుగా సివిల్ సప్లై అధికారులు పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి డీలర్ షిప్ ను వేరొకరికి అప్పగించిన సంగతి



తెలిసిందే..ఇదే తరహాలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి సదరు డీలర్ పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఖానాపురం విషయం దృష్టికి వచ్చింది విచారణ చేపట్టాం..**
**- అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు**



ఖానాపురం గ్రామంలో చనిపోయిన వ్యక్తుల బియ్యం తిరిగి పంపించకుండా సదురు డీలర్ వినియోగించుకుంటున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది.విచారణ చేపట్టి నివేదికను సంబంధిత ఉన్నత అధికారులకు పంపించాం.వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
NALGONDA - RAVINDRA NAGAR COLONY
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 13.08.2025 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Building Ward No. 6, Block No. 9, Survey No 1475, Hyderabad Main Road, Raghavendra Colony, Nalgonda Mandal & District, Telangana State, Pin – 508001.
Phone No - 9188902823.
Email id - - mgnal2362@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

Protium
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

స్వాధీనతా ప్రకటన
(సెక్షన్ 13(4) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం- IV ప్రకారం)
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 22 ఫిబ్రవరి, 2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు: శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ రమ రామగిరి భర్త యాదగిరి & సహ-రుణగ్రహీత: 1. రమ రామగిరి భర్త యాదగిరి, 2. యాదగిరి రామగిరి తండ్రి సత్తయ్య రామగిరి వారికి చెందిన రుణ ఖాతా నెం. GS035EEL2173047 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 21,19,352.7/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల మూడు వందల యాభై రెండు మరియు పైసలు ఏడు మాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది : 09 మే, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 21,19,352.7/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల మూడు వందల యాభై రెండు మరియు పైసలు ఏడు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ:
ఎ) స్థిరాస్తులు: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ అధికార పరిధిలో వరంగల్ అర్బన్ జిల్లా (ప్రస్తుత హన్మకొండ జిల్లా) హన్మకొండ, కుమార్‌పల్లి వద్ద సర్వే నెం. 19లో విడగొట్టగా 19/ఎలో 116.66 చ.గ.లు లేదా తత్సమానమైన 97.53 చ.మీ.ల విస్తీర్ణములో ఇ.నెం. 54-2-212/ఎ/1తో ఓపెన్ ప్లాట్ నెం. 5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ఎన్. కొమురయ్య భూమి, ఉత్తరం: ప్లాట్ నెం. 4, దక్షిణం: ప్లాట్ నెం. 6.
స్వాధీనతా తేది: 09 మే, 2025 సం/- అధీకృత అధికారి
స్వాధీనతా ప్రదేశము: గుండ్ల సింగారం, తెలంగాణ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు

- పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ తీసుకురావడం జరిగినది. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానార్ సీసీపీ శ్రీనివాస్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, లింక్ రోడ్డుల అభివృద్ధి పై చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని కోరారు. రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై, అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినదని అన్నారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, ఎంహెచ్.
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో (ది రూల్స్)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ 24.03.2025న జారీ చేసిన ఉత్తర్వులో తగువిధముగా నమోదు చేయబడింది, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి.
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్‌ను నివారిస్తున్నారని దిగువ సంతకందారుకు తెలిసింది. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సర్వీస్‌ను అతికించడం జరిగింది మరియు పత్రికలో ప్రచురించడమైనది. డిమాండ్ నోటీసు(ల) యొక్క అంశాలు దిగువ తెలుపబడియున్నవి.
పైన తెలిపిన దానికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని ఇతర డాక్యుమెంట్లు/ రైటింగ్స్ మరియు రుణ ఒప్పందంతో చదువబడుతూ కాలం (డి)లో దిగువ తెలిపిన సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు దిగువ వివరించబడిన విధంగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేది నుండి 60 రోజులలోగా ABCLకు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/ చట్టబద్ధవారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరోసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణము తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా సదరు రుణగ్రహీతలచే ABCLకు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు) తనఖా పెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది | స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ ఎస్ ఆర్ లాజిస్టిక్స్, మరియు ప్రొప్రైటర్ శ్రీ పట్టాబి సత్యనారాయణ, ఇంటి నం. 1-8-501/6, వికార్ నగర్, పాటిగడ్డ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003. చిరునామా: మెస్సర్స్. ఎస్ ఆర్ లాజిస్టిక్స్, మరియు ప్రొప్రైటర్ శ్రీ పట్టాబి సత్యనారాయణ, 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. 2. శ్రీ పట్టాబి సత్యనారాయణ (తండ్రి నాగయ్య పట్టాబి), 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. సంప్రదించు నెం.: 8125643710. ఇమెయిల్: Raju.srlogistics113@gmail.com 3. శ్రీమతి మాధవి పట్టాబి, (భర్త పట్టాబి సత్యనారాయణ) 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. సంప్రదించు నెం.: 9121325999. ఇమెయిల్: Madhavi.p@gmail.com రుణ ఖాతా నెం. ABHYDSTS000000529373 & ABHYDSTS000000665036 | 09.05.2025 & 06.05.2025 / రావల్సిన బకాయి మొత్తం: తేది 08.05.2025 నాటికి రూ. 78,33,903.96 | మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ మరియు రంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని వసంతపురి కాలనీ మల్కాజ్‌గిరి వద్ద ఉన్న 100 చదరపు అడుగుల ఎసిసి రూఫ్ బ్రిక్ వాల్ ప్లింత్ ఏరియాతో 314.44 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 24 చ.గ.ల విస్తీర్ణము గల కామన్ ప్యాసేజ్‌తో కలుపుకొని 178.44 చదరపు గజాలు లేదా 149.17 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమి, సర్వే నంబర్లు 708, 709 మరియు 710 లోని ప్లాట్ నంబర్ 1 లో 10-199 గల నివాస గృహం యొక్క పశ్చిమ భాగం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: ప్లాట్ నంబర్ 2, తూర్పు: ప్లాట్ నంబర్ 1, పశ్చిమం: పొరుగువారి ప్రహారీ గోడ. |

పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీసులో మరింత వివరముగా తెలిపిన విధంగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో పాటు చెల్లింపు తేది మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు అయిన ఖర్చుచేసిన అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. పై తెలిపిన విధంగా రుణగ్రహీత ABCL కు చెల్లించడంలో విఫలమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు రూల్స్ క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధవారుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) యొక్క వ్యయములు మరియు పరిణాముల నష్టపూచికి లోబడి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) పై ABCL ముందుకు సాగుతుంది.
ABCL ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకము, లీజు ద్వారా, ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) బదిలీ చేయకుండా సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)ను నిషేధించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద ఇది తుది నోటీసుగా గమనించవలెను. రుణగ్రహీత(ల) యొక్క నష్టపూచి, బాధ్యత & వ్యయాలపై పైన తెలిపిన హక్కులలో దేనినైన లేదా అన్నింటిని వినియోగించుకునే హక్కు ABCL కలిగి ఉందని చెప్పనవసరం లేదు.
సం/-
ప్రదేశం: రంగారెడ్డి, హైదరాబాద్ అధీకృత అధికారి
తేది: 13.05.2025 ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్- 500003
E-MAIL:cb7619@canarabank.com
Ref: 7619-GJS-REDEMPTION NOTICE-2025 Date:09.05.2025
విడిపించుకొను హక్కు
తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారుకు: మెస్సర్స్ జిజిఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ & రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం 852 & 853, అయ్యప్ప సొసైటీ రోడ్ నెం 45, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్-500081. శ్రీ జంగం గోపి తండ్రి పోశన్న, ఫ్లాట్ నెం 51008, బ్లాక్ 5, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్, 7వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ -500072. (వ్యక్తిగత [illegible] 504001. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కన్నపు రాజమ్మ వేణుగోపాలరావు తండ్రి కన్నపు బీసయ్య, ఇం.నెం. 8-2-674/బి/2/6/ఎ, మౌంట్ బంజారా, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు). శ్రీ అభినవ్ రావ్ కూచిపూడి తండ్రి కూచిపూడి బాబురావు, విల్లా నెం 14, అపర్ణ కౌంటీ, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్-500050. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ బొబ్బిలి చిన్న గంగారాం తండ్రి రావులు ఇం.నెం.1-19/26/సి, చేపూర్, ఆర్మూర్ (మం) నిజామాబాద్ 504001 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు) శ్రీ చక్కపల్లి రామ్మోహన్ రావు తండ్రి చక్కపల్లి శ్రీనివాస రావు, ఇం.నెం. 8-3-191/583, ఫ్లాట్ నెం. 24/సి, వెంగళరావు నగర్, హైదరాబాద్- 500038 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కల్లెద రాజన్న తండ్రి శ్రీ కల్లెద పోశయ్య యొక్క చట్టపరమైన వారసులు ఇం.నెం. 6-27, పడగల్ (గ్రా), వేల్పూర్ (మం), నిజామాబాద్-504001 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు). శ్రీమతి ఎలిజబెత్ జి భర్త శ్రీ వర ప్రసాద్ రాజు జి యొక్క చట్టపరమైన వారసులు, నివాసం 4-7-146,17, రాఘవేంద్ర నగర్ కాలనీ, హయతనగర్, రంగారెడ్డి 501 505 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కెంసారాం సత్తయ్య తండ్రి లేట్ కెంసారాం పోచయ్య, ఇం.నెం. 8-1-137, షేక్ పెట్, గోల్కొండ, హైదరాబాద్ 500008. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి కె ప్రణీత భర్త కెంసారాం సత్తయ్య, ఇం.నెం. 8-1-137, షేక్ పెట్ గోల్కొండ, హైదరాబాద్ 500008 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు).
కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయుటకు చట్టము క్రింద నియమించబడినారు.
సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తం రూ. 125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించమని రుణగ్రహీత/సంస్థ అయిన మెస్సర్స్ జిజిఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారికి చట్టములోని సెక్షన్ 13(2) క్రింద కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ వారి అధీకృత అధికారి 06.10.2022న డిమాండ్ నోటీస్ జారీచేయడమైనదని మీ అందరికి విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద హైదరాబాద్ వద్ద ఉన్న ఆస్తులను తేది: 15.04.2023, 17.04.2023 & 19.04.2023 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొన్నారు మరియు మైసూర్ వద్ద ఉన్న ఫ్లాట్లను 18.05.2023న స్వాధీనము చేసుకున్నారు. సదరు లాంఛనప్రాయము/భౌతిక స్వాధీనత గురించిన దిగువ వార్తా పత్రికలు అనగా 1. బిజినెస్ స్టాండర్డ్ ఎడిషన్ తేది: 21.04.2023, 2. ది న్యూ సండే ఎక్స్‌ప్రెస్ మైసూర్ ఎడిషన్ తేది: 21.05.2023, 3. మైసూర్ సమాచ్ఛ తేది: 21.05.2023, 4. నవతెలంగాణ తేది: 21.04.2023న తగువిధముగా ప్రచురించినారు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6) తో చదవుబడు SARFAESI చట్టములోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం 04.10.2022 నాటికి రూ. 125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసిందిగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనము చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు చట్టం క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును. సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 09.05.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, మే 12 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను స్వీకరించడంలో భాగంగా, అందిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం కోసం అధికారులు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ గారు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.
డిమాండ్ నోటీస్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకముందు ఫుల్లర్టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదట ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా రిఫెర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు కేసుకు సంబంధించి ఆస్తి హోల్డర్ల పేరు: | సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టిన ఆస్తి వివరణ : | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | LAN : 605607510572748 1) కొదిరిపాక ఉపేందర్ 2) కొదిరిపాక అరుణ, చిరునామా : ఇం.నెం.2-4-993/1, గోకుల్ నగర్, హన్మకొండ, బస్ డిపో దగ్గర, వరంగల్, తెలంగాణ- 506001 మరియు కార్ హెడ్ క్వార్టర్స్, హన్మకొండ, వరంగల్-506001. | 149.62 చ.గ.లు లేదా 1346.62 చ.మీ.లలో నిర్మించిన ఆర్‌సిసి ఇంటి భూమితో మరియు 56'-03" రన్నింగ్ ఫీట్స్‌తో ప్రహరీగోడ 200 చ.గ.లు లేదా 167.226 చ.మీ.ల భూమి మొత్తం విస్తీర్ణంలో నెం.5-25 గల ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్, పడమర : కొదిరిపాక దుర్గయ్య ఇల్లు, ఖాళీ భూమి, కొదిరిపాక భాస్కర్ ఇల్లు మరియు ఖాళీ భూమి, దక్షిణం : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.22,11,780.28 (రూపాయలు ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 2 | LAN : 605639510761254 1) రావనబోయిన ఐలయ్య 2) రావనబోయిన మాధవి, చిరునామా : ఇం.నెం.17-2-351/1/ఎ, ఎస్ఆర్ఆర్ తోట, టోయోట షోరూమ్ ఎదురుగా, వరంగల్, తెలంగాణ-506002 మరియు కృష్ణవేణి కెమికల్స్ & లెదర్స్ భాగస్వామి, డి.నెం.8-7-197, హెడ్ పోస్టాఫీస్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506002 | వరంగల్, సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో వరంగల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా మరియు సిటీ ఎస్ఆర్ఆర్ తోట వద్ద గల 96.72 చ.మీ.లకు సమానమైన 115.69 చ.గ.ల విస్తీర్ణానికి మున్సిపల్ ఇం.నెం.17-2-351/1/ఎ గల ఖాళీ స్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 15'-0" రోడ్, పడమర : కె. మనోహర్ ఇల్లు, ఉత్తరం : జి.సంపత్ ఖాళీ ప్లాట్, దక్షిణం : ఎ. రాజమౌళి ఇంటి నెం.17-2-351/1. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.19,46,015.65 (రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై ఆరు వేల పదిహేను మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 3 | LAN : 606107510155882 1) కొయ్యాడ రమేష్ 2) కె. ఈలయ్య, చిరునామా : ఇం.నెం.12-14-272/2/2, వినోభా నగరం, లాలాపేట్, రామ్ థియేటర్ వెనుక, హైదరాబాద్, తెలంగాణ-500017 మరియు రిలేషన్ షిప్ మేనేజర్, నెక్సా (ఎసర్ మోటర్స్) సర్వే నెం.163, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ మెట్రో స్టాఫ్ ట్రెనింగ్ కాలేజ్ ఎదురుగా, హైదరాబాద్- 500072. | సర్వే నెం.195 & 196లలో ప్లాట్ నెం.3 వద్ద 225.8 చ.గ.లు లేదా 188.76 చ.మీ.ల విస్తీర్ణం ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.2, దక్షిణం : ప్లాట్ నెం.4, తూర్పు : 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.10. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.8,31,616.26 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల పదహారు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 4 | LAN : 606139511582975 1) శారదా బానోత్ 2) వెంకటేశ్ నాయక్ బానోత్ 3) మెక్స్ మార్ట్ ఇంజనీర్స్, యజమాని : శారదా బానోత్, చిరునామా : భర్త వెంకటేష్ నాయక్ బానోత్, ప్లాట్ నెం.125, ఆర్ఎన్ఎస్ కాలనీ, బోడుప్పల్, డ్రీమ్ హోమ్స్ దగ్గర, మల్కాజిగిరి, హైదరాబాద్- 500092. మరియు ఫ్లాట్ నెం.202 బి, రాజశేఖర అపార్ట్‌మెంట్స్, రాజశేఖర కాలనీ, స్ట్రీట్ నెం.1, ఓల్డ్ నారాయణ కాలేజ్ దగ్గర, బోడుప్పల్, మేడిపల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500039. | భూమి కొరకు షెడ్యూల్ ఆస్తి : (గతంలో రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ జి.పి., మియాపూర్ గ్రామం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామంలో గల సర్వే నం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53 లలో 882 చ.గ.లు లేదా 737 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు : ప్లాట్ నెం.54, పడమర : 30 అడుగుల వెడల్పు రోడ్. ఫ్లాట్ కొరకు షెడ్యూల్ ఆస్తి : మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ గ్రామంలో గల సర్వే నెం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53లపై నిర్మించిన 882 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో 12 చ.గ.లు లేదా 10.03 చ.మీ.ల విస్తీర్ణం అవిభాజ్యవాటాతో పాటు 750 చ.అ.ల ప్లింత్ (కామన్ ఏరియా మరియు ద్విచక్ర వాహనము పార్కింగ్‌తో కలిపి) ఏరియాతో కలిగి సాన్వి ఎలైట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇం.నెం.8-2/2/2, పిటిఐఎన్ నెం.1000008681, నివాసిత ఫ్లాట్ నెం.ఎ5 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 6' వెడల్పు కారిడార్, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్ మరియు ఖాళీ ప్రదేశం, తూర్పు : ఫ్లాట్ నెం.ఎ6, పడమర : ఫ్లాట్ నెం.ఎ4. | తేది : 21-04-2025, 16.04.2025 నాటికి రూ.18,78,340.25 (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల నలభై మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.03.2025 |
| 5 | LAN : 606139210851284 & 606139510891046 1) సైదులు నిమ్మన్నగోట్టి 2) నిమ్మన్నగోట్టి భాగ్య చిరునామా : ఇం.నెం.3-125/బి6/122, గ్రీన్ సిటీ కాలనీ, మేడిపల్లి, బోడుప్పల్ ఫిష్ బిల్డింగ్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500092 | ఎస్ఆర్‌వో ఉప్పల్ క్రింద రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో గల 133 చ.గ.లు లేదా 111 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.86లో ప్లాట్ నెం.22 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.123, దక్షిణం : ప్లాట్ నెం.122 భాగము, తూర్పు : ప్లాట్ నెం.115, పడమర : 25'-0" వెడల్పు రోడ్. | తేది : 21-04-2025, 15.04.2025 నాటికి రూ.13,51,194.76 (రూపాయలు పదమూడు లక్షల యాభై ఒక్క వేల ఒక వంద తొంభై నాలుగు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) SMHFC వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్దీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో SMHFC సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. SMHFC అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ SMHFC వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు SMHFC కు హక్కు కలదు. ఈ రెమిడీ ఏదేని ఇతర చట్టం క్రింద SMHFC కి లభించు అన్ని ఇతర రెమిడీలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద SMHFC వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.
సం/-
ప్రదేశం: వరంగల్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, తెలంగాణ అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది : 17.04.2025/ 21.04.2025 (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు



**భీమదేవరపల్లి, మే 12 (నినాదం న్యూస్):** గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముల్కనూర్ నుండి నరహరి తండా కు వెళ్లే దారిలో పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముల్కనూర్, కోటగడ్డ ప్రాంతానికి చెందిన మాడుగుల ప్రజ్వల్, (లడ్డు) అనే యువకుడు గత కొంతకాలంగా గంజాయి తాగుతున్నాడు తనకు గంజాయి కావాలి అని అనుకున్నప్పుడు హుజురాబాద్ కు చెందిన పంజాల సిద్ధార్థ అను వ్యక్తి నుండి తీసుకుని వచ్చి ఇంట్లో పెట్టుకుని తాగుతున్నాడని నమ్మదగిన సమాచారంతో ముల్కనూర్ ఎస్సై తన సిబ్బందితో కలిసి,నరహరి తండ వెళ్లే రోడ్డు వద్దకు వెళ్ళగా, గంజాయితో ఉన్న వ్యక్తి పట్టుబడ్డాడు. గంజాయి తో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు.

## నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధికి 75 లక్షల నిధులు

- శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మే 12 (నినాదం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ నందు రూ.75 లక్షల రూపాయల వ్యయంతో బోటింగ్, లైబ్రరీ, ఆర్.ఓ ప్లాంట్, నిఫ్ మిషన్, చైన్ లింక్ పెన్సింగ్, యోగ భవన నిర్మాణానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, భీమా నాయక్, సిద్ధార్థ విక్రమ్ సింగ్, మంజుల, ఖమ్మం సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఎం.పీ.డీ.ఓ, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి సింగరేణి పీ.ఓ, కిష్టారం ఓ.సీ పీ.ఓ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

సంపాదకీయం

ప్రపంచంలో ఇప్పటికే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యవహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది.


## మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలకు అంతం లేదా

.ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలు శృతి మించి పోతున్నాయి గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్సలు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారి పాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్సలను ఉమ్మడి ఆంధ్రప్రదేశలో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజు కున్న మైక్రో ఫైనాన్సలు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీ వారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్సల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాల లో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్సలను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్సల ఆగడాలను ప్రారంభం లోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్సలు విజృంభిస్తున్నా యి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రో రుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్సల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు.

# రిశాట్-1బి : అంతరిక్షంలో భారత అకుంఠిత నేత్రం

**- ఒక ఉత్కంఠభరిత ప్రస్థానం:**

.ఒకప్పుడు దట్టమైన మేఘాలు కమ్మేసినా, చిమ్మచీకట్లు అలుముకున్నా భూమిని చూడలేని నిస్సహాయత. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన పుడు, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు స్పష్టమైన సమాచారం కోసం ఎదురుచూపులు. కానీ ఇప్పుడు కాలం మారింది.



**.నింగిలోకి ప్రస్థానం:**ఒక చారిత్రక ఘట్టం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అలుపెరగని కృషితో రూపుదిద్దుకున్న ఒక అద్భుత సాంకేతిక చక్షువు మన జాతికి అండగా నిలవడానికి సిద్ధమవుతోంది. అదే 'రిశాట్-1బి' %-% రాడార్ ఇమేజింగ్ శాటిలైట్. దీనికి ఇఒఎస్-09 గా కూడా పిలుస్తారు. మే 18, 2025 ఆ రోజు కోసం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఆ రోజు ఉదయం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 6.59 గంటలకు జరగనుంది. ఇస్రో నమ్మకమైన వాహక నౌక పిఎస్ఎల్‌వి-సి61, రిశాట్-1బిని గుండెల్లో పెట్టుకుని గగనసీమ వైపు దూసుకెళ్లనుంది. ఆ క్షణం ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతికి అది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని రోజులకే వస్తున్న ఈ ప్రయోగం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇది పాకిస్తాన్, చైనా వెంట భారతదేశ సున్నితమైన సరిహద్దులను పర్యవేక్షించడంలో, దేశంలోని విస్తారమైన తీరప్రాంతాలను కాపాడటంలో రక్షణ దళాలకు కీలకమైన శక్తిని ఇస్తుంది. ఇది భవిష్యత్ పథంలో ఒక దిక్సూచి అవుతుంది. కక్ష్యలోకి చేరిన తర్వాత రిశాట్-1బి సుమారు పదేళ్లపాటు మనకు సేవలందిస్తుందని అంచనా. ఇది అందించే సమాచారం, చిత్రాలు మన దేశ భవిష్యత్ ప్రణాళికలకు దిక్సూచిగా మారతాయి. ఇస్రో ఇప్పటికే నాసాతో కలిసి 'నిసార్' అనే మరో అత్యాధునిక రాడార్ ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. రిశాట్-1బి విజయం ఆ భవిష్యత్ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.

**.ఆద్యంతం ఒక అన్వేషణ:** రిశాట్ ప్రస్థానం ఒక్క రోజులో మొదలైంది కాదు. దశాబ్దాల శాస్త్రవేత్తల మేధోమథనం, అలుపెరగని పరిశోధనల ఫలం ఇది. సాధారణ ఉపగ్రహ కెమెరాలకు కొన్ని పరిమితులున్నాయి. అవి సూర్యరశ్మి ఉన్నప్పుడు, ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు మాత్రమే భూమిని స్పష్టంగా చూడగలవు. కానీ దేశ రక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక సమయాల్లో ప్రతిక్షణం సమాచారం అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన ఇస్రో, రాడార్ సాంకేతికత వైపు అడుగులు వేసింది. రాడార్ తరంగాలు మేఘాలను, చీకటిని ఛేదించుకుని ప్రయాణించి భూమిని స్పష్టంగా చిత్రీకరించగలవు %-% ఇదే రిశాట్ శ్రేణికి పునాది. 2008 ముంబై దాడుల తర్వాత, దేశ భద్రతకు నిరంతర నిఘా ఎంత అవసరమో యావత్ జాతికి తెలిసొచ్చింది. తక్షణ అవసరాల రీత్యా, 2009లో 'రిశాట్-2' (ఇజ్రాయెల్ సహకారంతో) అంతరిక్షంలోకి వెళ్లింది. అది ఎక్స్-బ్యాండ్ రాడార్‌తో మన సరిహద్దులకు ఒక కవచంలా నిలిచింది. ఆ తర్వాత పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సి-బ్యాండ్ రాడార్‌తో 'రిశాట్-1'ను 2012లో ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఇది ప్రధానంగా వ్యవసాయం, అటవీ సంపద, వరదల అంచనా వంటి పౌర సేవలకు అంకితమై, అన్నదాతలకు, ప్రకృతి పరిరక్షకులకు నేస్తమైంది. ఈ విజయాల స్ఫూర్తితో మరింత ఆధునిక పరిజ్ఞానంతో రిశాట్-2బి, రిశాట్-2బిఆర్1 వంటి ఉపగ్రహాలు మన రక్షణ, పర్యవేక్షణ సామర్థ్యాన్ని ఇనుమడింపజేశాయి.

**నవశకపు నేత్రం - రిశాట్-1బి ప్రత్యేకతలు :** ఈ అద్భుత పరంపరలో మరో కలికితురా యిగా మును పటి ఉపగ్రహాల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతను రంగరించి 'రిశాట్-1బి' రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక ఉపగ్రహం కాదు, అంతరిక్షంలో మన జాతికి అదనపు నేత్రం. దీనిలో అమర్చిన అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ దీని ప్రత్యేకత. ఈ రాడార్‌కు ఒక విశిష్ట శక్తి ఉంది %-% అది పగలు-రాత్రి, ఎండా-వాన, మంచు-పొగమంచు తేడా లేకుండా భూమిని అత్యంత స్పష్టంగా చూడగలదు. ఒకప్పుడు సైనికుడు సరిహద్దులో చిన్న కదలికను పసిగట్టాలన్నా, విపత్తు సమయంలో సహాయక బృందం మారుమూల గ్రామానికి దారి కనుక్కోవాలన్నా ఎన్నో సవాళ్లు. కానీ రిశాట్-1బి తన ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లతో ఈ సవాళ్లను అధిగమించనుంది. ఒకవైపు అత్యంత సూక్ష్మమైన వస్తువులను కూడా గుర్తించగల 'సూపర్ ఫైన్' చిత్రాలను అందిస్తూనే మరోవైపు విశాలమైన ప్రాంతాలను వేగంగా స్కాన్ చేసి పరిస్థితిని అంచనా వేయగలదు. సుమారు 1710 కిలోల బరువుతో భూమికి 529 కిలోమీటర్ల ఎత్తులో తన కక్ష్యలో పరిభ్రమిస్తూ, నిరంతరాయంగా మన భూభాగాన్ని కాపలా కాయనుంది.

**.జాతికి అండ - బహుముఖ ప్రయోజనాలు:** రిశాట్-1బి కేవలం ఒక సాంకేతిక అద్భుతమే కాదు, అది మన జాతి ప్రగతికి, భద్రతకు ఒక రక్షా కవచం. దేశ రక్షణలో అభేద్యమైన కోటగా ఉండబోతుంది. మన సరిహద్దుల వెంబడి జరిగే అనుమానాస్పద కదలికలను, శత్రువుల కుయుక్తులను ఇది క్షణాల్లో పసిగట్టగలదు. ఉగ్రవాద శిబిరాలపై డేగ కన్ను వేసి, మన భద్రతా దళాలకు అమూల్యమైన సమాచారాన్ని అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుంది. సముద్ర తీరంలో అక్రమ చొరబాట్లను, స్మగ్లింగ్‌ను అరికట్టడంలో దీని పాత్ర కీలకం. విపత్తుల సమయంలో ఆపద్బాంధవుడు అవుతుంది. వరదలు ముంచెత్తినప్పుడు, తుఫానులు విరుచుకుపడినప్పుడు, కొండచరియలు విరిగిపడినప్పుడు, దట్టమైన మేఘాల చాటున ఏం జరుగుతుందో తెలియక సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. అప్పుడు రిశాట్-1బి తన రాడార్ చూపుతో ఆ చీకట్లను చీల్చి ప్రభావిత ప్రాంతాలను స్పష్టంగా చూపిస్తుంది. ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఎక్కడ ప్రజలు చిక్కుకుపోయారో కచ్చితంగా చెప్పి, సహాయక బృందాలు వేగంగా స్పందించడానికి మార్గం సుగమం చేస్తుంది. వ్యవసాయంలో కూడా రిశాట్-1బిది కీలక పాత్ర. ఏ పంట ఎంత విస్తీర్ణంలో ఉందో, పంటల ఆరోగ్యం ఎలా ఉందో, భూమిలో తేమ శాతం ఎంత ఉందో ఇది కచ్చితంగా అంచనా వేస్తుంది. దీనివల్ల ప్రభుత్వాలు ఆహార భద్రతకు ప్రణాళికలు రచించుకోవచ్చు, రైతులకు సరైన సలహాలు అందించి, అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పడవచ్చు. ఈ విధంగా అన్నదాతకు ఆప్తమిత్రుడు కాబోతుంది. ప్రకృతి పరిరక్షణలో భాగస్వామిగా అడవుల నరికివేతను, కార్చిచ్చులను పసిగట్టడంలో మన అటవీ సంపదను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. పట్టణ ప్రణాళికలో, జలవనరుల నిర్వహణలో దీని సేవలు అమూల్యం.

**.అంతరిక్షంలో అకుంఠిత నేత్రం:**

రిశాట్-1బి ప్రయోగం కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు. అది స్వావలంబన దిశగా భారతదేశం వేస్తున్న మరో దృఢమైన అడుగు. మన శాస్త్రవేత్తల ప్రతిభకు, మన దేశపు ఆకాంక్షలకు అది నిదర్శనం. అంతరిక్షంలో మన అకుంఠిత నేత్రంగా మారి, ఈ దేశాన్ని సదా కాపాడుతూ, ప్రగతి పథంలో నడిపించాలని ఆశిద్దాం. ఈ ప్రస్థానం, భావి తరాలకు స్ఫూర్తినిస్తూ భారతదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయడం ఖాయం. జై భారత్ !




-డి జె మోహన రావు
యం.యస్సీ ( ఫిజిక్స్ )
8247045230

# తొలి వార్తా హరుడు .... ఆదర్శ పాత్రికేయుడు నారదుడు

**వైశాఖ కృష్ణ పాడ్యమి నారద జయంతి**

.నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిథి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిథినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్థవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది




ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు.పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది - ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. - నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు.అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు.మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి ... వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్థ కామ మోక్షముల యధార్థ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోక హితకారి.వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్థం, ఉత్తరార్థం అని రెండు భాగాలు ఉన్నాయి. పుర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్థంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్ప బడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. ఈ రుక్మాంగద చరితానికి బృహన్నారదీయం అని నామాంతరం ఉంది.నారద పురాణంలో విశేషంగా జ్యోతిఃశాస్త్ర విశేషాలు, మంత్రశాస్త్ర విశేషాలు చెప్పబడ్డాయి. నారద పురాణాన్ని మంత్రశాస్త్ర సంగ్రహం అని చెబుతారు. ఇందులో ఆదిత్య, అంబిక, విష్ణు, శివ, గణపతి, నవగ్రహ మంత్రములు, కార్తవీర్య మంత్రం, హయగ్రీవ మంత్రోపాసన, హనుమాన్ మంత్రం సంగ్రహించ బడ్డాయి. ఉత్తర భాగంలో వివిధ పుణ్యక్షేత్రాల గూర్చి చెప్పబడింది. కాశి, గయ, ప్రయాగ, పురుషోత్తమ క్షేత్ర, పుష్కర క్షేత్రం, గోకర్ణ క్షేత్రం, రామ సేతు, అవంతి తీర్థం, ద్వాదశి, ఏకాదశి వ్రత విధానం గురించి చెప్ప బడింది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు.నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

-రామ కిష్టయ్య సంగనభట్ల
9440595494

# భారత ధీర వనితలు : వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషి

.07 మే 2025 రాత్రి 1:28 నిమిషాలకు ప్రారంభమై, 24 వైమానిక దాడులతో, 23 నిమిషాల్లో 09 పాకిస్థానీ/పిఓకె ఉగ్రవాద స్థావరాలను "ఆపరేషన్ సింధూర్" పేరుతో మట్టుపెట్టి, 80కి పైగా ఉగ్ర మూరు?ల ప్రాణాలు తీసి విజేతలుగా నిలిచిన భారత త్రివిధ దళాలను, నరేంద్ర మోదీ నేతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రపంచ మానవాళి జేజేలు పలుకుతున్నది. 22 ఏప్రిల్‌న పహల్గామ్ పచ్చిక బయల్లను రక్తసిక్తం చేసిన పాకిస్థానీ ఉగ్రోన్మాదుల పాశవిక దాడిలో 25 హిందూ మహిళలు తమ నుదుట సింధూరాన్ని కోల్పోయారు. నాటి అమానవీయ ఘటనతో భరతమాత 144 కోట్ల బిడ్డలు కన్నీరు పెట్టుకున్నారు, పశుత్వ పాక్‌కు బుద్ధి చెప్పాలని కన్నెర్ర చేశారు. ఆ ఘటన తర్వాత 15 రోజులకు 07 మే రోజున అత్యంత ఖచ్చిత త్వంతో జరిగిన "ఆపరేషన్ సింధూర్"ను నిర్వహించి 09 స్థావరాలను నేలమట్టం చేయడం, 80కి పైగా ఉగ్ర మూరు?ల ప్రాణాలు తీయడం జరిగిపోయింది. భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను కేంద్ర రక్షణశాఖ కార్యదర్శితో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ ఉన్నతాధికారిని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ ఆర్మీ ఉన్నతాధికారిని కల్నల్ సోఫియా ఖురేషీ నాయకత్వంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం, భారత మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన అరుదైన సందర్భంగా విశ్లేషించబజుతున్నది.



భారత త్రివిధ దళాల చరిత్రలో తొలిసారి ఇద్దరు సాయుధ దళాలకు చెందిన మహిళా అధికారులతో మీడియా సమావేశం నిర్వహించ డం ఓ చరిత్ర, ఓ అద్భుత ప్రేరణ. ఈ ఇద్దరు అధికారిణి లు ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడమే కాకుండా మీడియా సమావేశంలో శౌర్య ప్రతాపాలను చూపుతూ ఆపరేషన్ వివరాలను ధైర్యంగా, నిబ్బరంగా, సగర్వంగా వివరించడం ప్రపంచ యువతకు ప్రేరణగా నిలిచింది.

**వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ :** భారత ఏయిర్ ఫోర్స్‌లో హెలికాప్టర్ పైలెట్‌గా 2,500 గంటల వైమానిక అనుభవాన్ని కలిగి, ఆపరేషన్ సింధూర్‌లో ముందుండి పోరాడిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎత్తైన పర్వత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసిన ట్రెయిల్ బ్లేజర్ మన ధీర వనిత వ్యోమికా. పేరు 'వ్యోమికా' అంటేనే 'ఆకాశ కుమార్తె లేదా ఆకాశంలో నివసించేది' అని అర్థం. చిన్నతనం నుంచే పైలెట్ కావాలనే కోరికతో ఎన్‌సిసి కెడెట్‌గా శిక్షణ తీసుకుంది మన వ్యోమికా. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన వ్యోమికా సింగ్ 18 డిసెంబర్ 2019లో ఇండియన్ ఏయిర్ ఫోర్స్‌లో హెలికాప్టర్ పైలెట్‌గా శాశ్వత కమీషన్ పొంది, వైమానిక దళ అధికారిణిగా ఉద్యోగపర్వం ప్రారంభించింది. అత్యంత ప్రతికూల జె అండ్ కె పర్వత ప్రాంతాల్లో చెతక్, చీతా లాంటి అత్యాధునిక మిలటరీ హెలీకాప్టర్లను సునాయాసంగా నడిపిన పైలెట్‌గా సత్తా చాటుకున్నారు. ఉద్యోగపర్వంలో భాగంగా అనేక రిస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్ విజయవంతంగా నిర్విహించిన వ్యోమికా సింగ్ త్రివిధ దళాల మహిళా ఆఫీసర్స్‌తో కూడిన సాహసో పేతమైన 21,650 అడుగుల ఎత్తైన "మౌంట్ మినిరంగ్ పర్వతారోహణ సాహస యాత్ర"లో సభ్యురాలిగా చురుకైన పాత్రను నిర్వహించారు. భారత వైమానిక దళ అధికారిణి వ్యోమికా సింగ్ చూపిన చొరవ, ధైర్యసాహసాలు, ఉద్యోగంలో నిబద్ధత, అపరిమిత దేశభక్తిని గుర్తించిన ఇండియన్ ఏయిర్ ఫోర్స్ వ్యోమికాను ఛీఫ్ ఆఫ్ ఏయిర్ స్టాఫ్/ఏయిర్ ఆఫీసర్ కమాండ్ ఇన్ ఛీఫ్ నుంచి శౌర్య పతకాలను పొందారు. ఒక కౌమార ఎన్‌సిసి కెడెట్ నుంచి ఒక విజయవంతమైన ఏయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎదిగిన క్రమం, చూపిన చొరవ, ప్రదర్శించిన అచంచల ఆత్మవిశ్వాసం నేటి భారతీయ యువతకు మారిగనిర్దేశం చేయాలి, యువత శక్తికి ఇంధనంగా మారాలి.

**.కల్నల్ సోఫియా ఖురేషీ:** 1981లో జన్మించింది సోఫియా. తాత ఇండియన్ ఆర్మీలో రిలిజియస్ టీచర్‌గా విశేష సేవలు అందించడంతో ఆర్మీ పట్ల చిన్నపాటి నుంచే ఆసక్తి కనబర్చేది. అలాంటి ఆర్మీ చరిత్ర కలిగిన కుటుంబం నుంచి ఎదిగిన సోఫియా ఖురే షీ 1999లో భారతీయ ఆర్మీలోకి సిగ్నల్ విభాగంలో అధికారిణిగా చేరి, 2016లో నిర్వహిం చిన వివిధ దేశాల తో కూడిన అంతర్జాతీయ మిలటరీ ఆపరేషన్‌కు నాయక త్వం వహించి ధీశాలి మన కల్నల్ సోఫియా. 'ఫోర్స్ 18' పేరుతో ఐరాస చేపట్టిన 'ఏషియన్ ప్లస్ మల్టీనేషనల్ ఫీల్డ్ ట్రేనింగ్ మిలటరీ ఎక్సర్‌సైజ్'లోని 18 మంది వివిధ దేశా ల సభ్యుల జట్టుకు ఏకైక మహిళగా నాయకత్వం వహించ డం ఆవిడ ప్రత్యేకం. గుజరాత్ వడోదరలో జన్మించిన సో ఫియా ఎం ఎస్ యూనివర్సిటీ నుంచి 1997లో బయో కెమిస్ట్రీ పీజీ పూర్తి చేశారు. 2001 భారత పార్లమెంట్ మీద జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత ఆర్మీ చేప ట్టిన ఆపరేషన్ పరాక్రమ్‌తో పాటు పంజాబ్ సరిహద్దుల్లో కల్నల్ సోఫియా చూపిన తెగువకు అధికారులనుంచి పలు పతకాలను పొందారు.

- కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
ఎన్‌సిసి కంపెనీ కమాండర్ (రి)
9949700037

## మంగళకరమైన మాసం వైశాఖం

.సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణకాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజా చార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపు కోవడం జరుగుతున్నది. వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ అక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనో త్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్థ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి ఆపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి.కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

- రోగుల పాలిట వారు మాతృమూర్తులు
- పలువురు నర్సులను సత్కరించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్





**గుంటూరు, మే12(నినాదం న్యూస్):** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం

- 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు
- మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిం-టె-ండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు నిర్దేశించారు.

## వైసిపి శ్రేణులపై దాడులు తప్పా సాధించిందేమిటి?

- మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం
- మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కాకినాడ, మే12 (నినాదం న్యూస్):** వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

## విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

- భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి
- మాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయస్ఫూర్తితో వ్యవహరించి సరైన నిర్ణయాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు... ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలను ఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వంటివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహనాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచ్చర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు- తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగియుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడలో వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని.. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం విశేష సేవలందించిందని, ఇప్పుడు విపత్తు స్పందనలో వారిలో నైపుణ్యాలు పెంచేందుకు మాక్ డ్రిల్ ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) ఏవీ శంకరరావు, సహాయ డీఎఫ్‌వో కె.వినయ్, ఎస్ఎఫ్‌వో కె.నరేష్, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డా. డి.యుగంధర్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..

- బయటకు రావొద్దంటూ హెచ్చరిక



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయాన్నే భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ క్రమంలో రోజురోజుకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు తీవ్ర వడగాలులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మే నెలలో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి అని APSDMA వెల్లడించింది. ఈ తరుణంలో ఏపీలో 41- 43.5 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. కాకాణిలో 43.7, ఇంకొల్లులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు, 116 ప్రాంతాల్లో 41 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు APS-DMA పేర్కొంది. అల్లూరి సీతారామరాజు-11, అనకాపల్లి జిల్లా-8 మండలాల్లో తీవ్ర వడగాలులు(19), మరో 30 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రానున్న రెండు రోజులు అల్లూరి సీతారామరాజు-8, అనకాపల్లి-16, అనంతపురం-4, అన్నమయ్య-1, చిత్తూరు జిల్లా కుప్పం మండలాల్లో(30) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. తీవ్రమైన ఎండ ప్రభావం, వడగాలుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

- జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు-బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

- కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు
- నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి
- నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్



**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు- పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతిఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..

- హాల్‌టికెట్లు విడుదల



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు కీలక అప్‌డేట్ వచ్చింది. ఏపీ టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ హాల్ టికెట్లను ఇవాళ(మే 12) బోర్డు విడుదల చేసింది. ఈ క్రమంలో పదో తరగతి విద్యార్థులు తమ జిల్లా, స్కూల్ పేరు, తమ పేరు, పుట్టిన తేదీ ఎంటర్ చేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాదు 'మనమిత్ర' యాప్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ లో 9552300009 నంబర్‌కు HI అని మెసెజ్ చేసి హాల్ టికెట్లు పొందవచ్చు. హాల్‌టికెట్ల కోసం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in ని సందర్శించండి ఇదిలా ఉండగా.. ఈ నెల(మే) 19 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 2025) 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. వారిలో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

## రాయలసీమను జగన్ నిర్లక్ష్యం చేసాడు

- హంద్రీనీవా పనులను పక్కనపడేశారు
- దీనిపై దమ్ముంటే చర్చకు రావాలి
- ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, మే12 (నినాదం న్యూస్):** హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు-ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి. రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీ-వల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు బీటీపీకి కృష్ణా జలాల తరలింపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## ఉఫాది ఫీల్డ్ అసిస్టెంట్‌కు అవమానం

- సెల్ఫీ వీడియోతో ఆత్మహత్య చేసుకున్న యువతి

**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అబ్బూరి మాధురీ అనే మహిళ ఆత్మహత్య కలకలం రేపుతోంది.. సూసైడ్ కు ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసి మాధురి.. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వెల్లడించింది.. చందర్లపాడు మండలం సంగళ్లపాలెంలో అబ్బూరి మాధురి.. తన కుటుంబంతో కలిసి ఉంటుంది.. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ మైలా రవితేజ అవమానించటంతో మనస్తాపంతో సూసైడ్ చేసుకుంటున్నానని.. తన సూసైడ్ కు రవితేజ కారణమని.. అతడిపై చర్యలు తీసుకోవాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను తన సెల్ఫీ వీడియోలో మాధురి కోరింది.. ఆ తర్వాత పురుగుల మందు తాగటంతో మాధురి మృతి చెందింది. సూసైడ్ కు ముందు మాధురి మాట్లాడిన సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హెూంమంత్రి అనిత



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నకు మొక్కు తీర్చుకున్నారు. సోమవారం హెూం మంత్రి అనిత సింహాద్రి అప్పన్న స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆమెకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో హెూం మంత్రి అనిత మెట్లెక్కి కొండకు వెళ్లి సింహాచలేశుని దర్శనం చేసుకున్నారు. తొలిపాంచా వద్ద ఆలయ అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద అర్చక పెద్దలతో కలిసి ఈవో సంప్రదాయంగా స్వాగతం చెప్పారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న మంత్రి మనసులోని కోరికలు స్వామివారికి నివేదించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు మంత్రి పేరు అష్టోత్తర శతనామార్చన చేశారు. బేడా మండపంలో మంత్రిని ఆశీనులను చేసి నాదస్వర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

# సరస్వతీ పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు





• ఎస్పీ కిరణ్ ఖరే

**మహదేవపూర్ మే 12, ( నినాదం న్యూస్):** ఈనెల 15 నుండి 26 వరకు పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు అత్యంత పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర ఘాట్ల సందర్శనతోపాటు పోలీసు భద్రత ఏర్పాట్లు పార్కింగ్ స్థలాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర చత్తీస్గఢ్ ఆంధ్రప్రదేశ్ అలాగే వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర చత్తీస్గఢ్ పోలీసుల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో పకడ్బందీ భద్రత చర్యలను చేపట్టామని పుష్కరాల సందర్భంగా మల్టీజోన్ 1 నుంచి 3500 మంది పోలీసు అధికారులు సిబ్బంది మూడు షిఫ్టులో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా శాంతిభద్రతల పర్యవేక్షణ, 200 సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశామని తద్వారా ట్రాఫిక్ శాంతిభద్రతలను 24 గంటలు పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ స్థలాలు సిద్ధంగా ఉన్నాయని వాహనాలు నిలపడానికి 14 పార్కింగ్ స్థలాలు 7 హోల్డింగ్ పాయింట్స్ సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా కారణాలతో వాహనాలు రోడ్డు మధ్యలో నిలిచిపోతే తొలగించేందుకు క్రేన్లు పోలింగ్ వాహనాలు జెసిబిలను సిద్ధం చేశామని పుష్కరాలలో దొంగతనాల నివారణకు క్రైమ్ పోలీసులు పని చేస్తారని పాతనిరస్తులపై నిఘా వేసి ఉంచామని పేర్కొన్నారు.మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం ప్రత్యేక మహిళా పోలీస్ విభాగంతో పాటు షీటీలు పనిచేస్తాయని, అంతేకాకుండా హైదరాబాద్ వరంగల్ నుంచి వచ్చే వాహనాలు కాటారం నుండి పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం చేరుకోవాలని, కరీంనగర్ నుంచి వచ్చే వాహనాలు మంథని గంగారం ఎక్స్ రోడ్డు, పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం రావాలని, మహారాష్ట్ర,చత్తీస్గడ్, నిర్మల్, ఆదిలాబాద్,ఆసిఫాబాద్, మంచిర్యాల,నుంచి వచ్చే వాహనాలు సిరివాంచ ఇంటర్ స్టేట్ బ్రిడ్జి నుంచి కాళేశ్వరం చేరుకోవాలని భక్తుల సౌకర్యార్థం ఫ్రీ సెటిల్ బస్సులు నడుపుతున్నామని, గాట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి రెస్క్యూ టీం లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల క్షేమమే పోలీసుల అభిమతమని ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం భూపాలపల్లి వర్టికల్ డిఎస్పీలు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, నారాయణ నాయక్, మహదేవపూర్,కాటారం సీఐలు రాం చందర్ రావు, నాగార్జున రావు, నరేష్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తో పాటు జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

## మనసు 'దోసె'శారు.. సార్..



**ఖమ్మం/ సత్తుపల్లి,మే 12( నినాదం న్యూస్):** హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ.. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. సోమవారం ఉదయం రోడ్డు వెంట టిఫిన్ బండి వద్ద దోస తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు.. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ..పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరి గా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా.. సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకి%శీ%త ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న.. స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా..వారంతా ఎంపీ తో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు.

## 'శ్రీ చైతన్య' పేరుతో మోసం

• అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్) :** నగర శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో పూర్తిగా నిర్మాణం కాని భవనాన్ని చూపుతూ శ్రీ చైతన్య పేరుతో విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నారని టీజీవీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో కొనసాగుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థలకే సరైన అనుమతులు లేకపోగా, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో భవనాన్ని చూపి విద్యాశాఖ అధికారులనుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేసి విద్యార్థుల తల్లి తలిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. బాధ్యులను వెంటనే పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసే విధంగా పోలీస్ అధికారులను ఆదేశించాలని కోరారు. తక్షణమే డీఈవో స్పందించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నగర నాయకుడు వినయ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

## గ్రామ ప్రొఫైల్ తయారు చేయాలి

• కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి మే 12( నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చిన భూభారతి చట్టం క్రింద రైతులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గ నిర్దేశం చేశారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనల అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలని అన్నారు హుజూర్ నగర్ ,కోదాడ డివిజన్లో 98% దాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని, తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ లోని సెంటర్లో ఇంకా కొనుగోలు జరుగుతున్నాయని పేర్కొన్నారు . వారం రోజులలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట ఆర్డిఓ వేణుమాధవరావు, కోదాడ సూర్యనారాయణ, హుజూర్నగర్ శ్రీనివాసులు, అన్ని మండలాలకు చెందిన తాహసిల్దారులు డీటీలు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించండి

• డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



**సూర్యాపేట ప్రతినిధి మే 12 (నినాదం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కు స్థలం కేటాయించాలని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు భూమిని కేటాయించి ఆస్తిపన్ను నుండి రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు కేటాయించిందని అన్నారు. స్థల కేటాయింపు విషయంలో కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు , పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, చింతమళ్ళ రమేష్ ,ఎలిమినేటి అభినయ్, కరుణాకర్ రెడ్డి, వాసు, వెంకన్న, అబ్దుల్ రహీం, అన్నమయ్య రాము, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

• ఎస్పీ కే .నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి మే 12 (నినాదం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం అని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు .సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల తో మాట్లాడి అర్జీలను పరిశీలించారు. ఫిర్యాదు దారులకు భరోసా కల్పించాలని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పోలీసు చేయూత పథకం ద్వారా ఆయన కుటుంబానికి రెండు లక్షల రూపాయలను అందజేశారు. సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బాల భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు పిల్లలకు మేధస్సు జ్ఞాపకశక్తి ప్రయోగాత్మక విధానం పెంపొందించే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. మేధస్సు, జ్ఞాపకశక్తి పెంచే క్రీడలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని చరవాణిలకు ,చెడు అలవాటులకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి పార్థసారథి ,బాల భవన్ సూపరింటెండెంట్ రాధా కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## వరంగల్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దండి





• బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే


• హన్మకొండ, వరంగల్ నగరాల్లో శానిటేషన్ తనిఖీలు....

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** వరంగల్ ట్రై సిటీని సుందరంగా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మిస్ వరల్డ్ - 2025 అందగత్తెల పర్యటన నేపథ్యం లో ముందస్తుగా హనమకొండ, వరంగల్ నగరాల్లో కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయి లో శానిటేషన్, హార్టికల్టర్ విభాగాల తనిఖీలు నిర్వహించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్- 2025 పోటీలో పాల్గొంటున్న అందగత్తెలు ఈ నెల 14న వరంగల్, హనమకొండ నగరాల్లో పర్యటన జరుగుతొందని ఇందుకోసం నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రధానమని, ముఖ్యంగా సెంట్రల్ మీడియన్ లు ప్రధాన కూడళ్ల ను శుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు నగరమంతటా సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని సూచించారు. వరంగల్ ను గ్లోబల్ స్థాయిలో పరిశుభ్రమైన, పచ్చదనంతో పరిడవిల్లేలా సుందరీమణుల కు స్వాగతం పలికేలా తీర్చిదిద్దాలని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఎం.హెచ్.ఓ డా. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా సమీకృత మార్కెట్







• మార్కెట్ ప్రారంభోత్సవం చేసి ఏడాదిన్నర

• వినియోగంలోకి తేవడంలో మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం

• ప్రజాధనం దుర్వినియోగం.. నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

**వనపర్తి ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణ ప్రజలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, బ్యాంకు, బంకెట్ హాల్, సూపర్ మార్కెట్, కమర్షియల్ షాపులు ఒకే దగ్గర ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలోని పాత గంజ్ లో అధునాతన సమీకృత మార్కెట్ ను నిర్మించింది. అప్పటి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమీకృత మార్కెట్ కు రూ.19 కోట్ల 50 లక్షలు మంజూరు చేశారు. సమీకృత మార్కెట్ కు 03-05-2021న నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ మార్కెట్ కు 29-09-2023 న అప్పటి రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ మార్కెట్ లో కమర్షియల్ షాప్స్, బ్యాంకు, బంకెట్ హాల్, సూపర్ మార్కెట్ ఏర్పాటు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లో 32 షాపులు, బ్యాంకు, సూపర్ మార్కెట్, ఫస్ట్ ఫ్లోర్ లో 49 షాపులు, బంకెట్ హాల్ కోసం ఏర్పాటు చేశారు. మార్కెట్ ప్రారంభోత్సవం చేసి ఏడాదిన్నర గడిచిన వినియోగంలోకి తేవడంలో మార్కెట్ అధికారులు, పాలక పక్షం నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇన్ని నిధులు వెచ్చించి అప్పటి ప్రభుత్వం అధునాతన సమీకృత మార్కెట్ ను నిర్మించింది. దీనిని వినియోగంలోకి తేకపోవడంతో ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోయింది. వనపర్తి పట్టణంలో రోడ్లపైనే కూరగాయలు, నిత్యవసర సరుకులు అమ్ముతున్నారు. ప్రజలు కూరగాయలు, నిత్యవసర సరుకులు, ఇతర వాటికోసం ఎక్కడపడితే అక్కడ వెళ్ళవలసి వస్తుంది. కూరగాయలు కోసం రోడ్లపైకి ప్రజలు రావడంతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకే దగ్గర మార్కెట్ ను నిర్మిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ ను నిర్మించింది. అందులో షాపుల వారీగా అద్దెను అధికారులు నిర్ణయించి మార్కెట్ దగ్గర షాపుల




నంబర్లు, వాటి సైజులు, అద్దె వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన బ్యానర్ ను ఏర్పాటు చేశారు. మార్కెట్లో ఉన్న షాపులకు, బంకెట్ హాల్, తదితర వాటికి టెండర్లు పిలిచి షాపులు తీసుకున్న వ్యాపారస్తులకు అప్పగించవలసి ఉంది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు టెండర్లు పిలువలేదు.. షాపులు అప్పగించలేదు. దీంతో ఏడాదిన్నరగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి వచ్చే ఆదాయానికి గండి పడింది. వ్యవసాయ మార్కెట్ అధికారులు, పాలకవర్గం సమీకృత మార్కెట్ ను వినియోగంలోకి తేకుంటే భవనం శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అన్నీ ఉన్న.. అల్లుని నోట్లో శని అన్నట్లు.. అధునాతనంగా అన్ని హంగులు, సౌకర్యాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ ను ప్రారంభించకపోవడం దురదృష్టకరమని అంటున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ మార్కెట్ అధికారులు, పాలకవర్గం స్పందించి సమీకృత మార్కెట్ ను ప్రారంభించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వివరణ: గతంలో మార్కెట్ లో ఉన్న షాపులకు ఎక్కువ కిరాయిలు నిర్ణయించడం వల్ల ఎవరు ముందుకు రాలేదని చెప్పారు. షాపుల కిరాయిలు తగ్గిస్తే వ్యాపారస్తులు ముందుకు వచ్చి షాపులు తీసుకుంటారనే ఉద్దేశంతో కిరాయిలు తగ్గించాలని రాష్ట్ర స్థాయి అగ్రికల్చర్ అధికారులకు లెటర్ పంపడం జరిగిందని పేర్కొన్నారు. కిరాయిలు తగ్గించాలని వారు అనుమతి ఇస్తే వెంటనే టెండర్లు పిలిచి వ్యాపారస్తులకు షాపులు కేటాయిస్తామని అన్నారు.




## మక్కా వెళ్తున్న యాత్రికుడికి చిన్నారెడ్డి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ మక్కాకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి పవిత్ర మక్కాకు వెళ్ళన్నా అబ్రార్ ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇస్లాం ఐదు సూత్రాలలో మక్కా యాత్ర ఒకటిదని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఒక్క సారైన మక్కా హజ్ యాత్ర చేయాలన్నారు. ఎప్పుడైనా హజ్ యాత్ర చేస్తే వాటిని ఉమ్రా అంటారన్నారు. ముస్లిం సోదరులు జిల్లెల చిన్నారెడ్డికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్లరవి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## వెల్లంకి గెస్ట్ హౌస్‌లో మిస్ వరల్డ్ పోటీదారులు



**చింతపల్లి, మే 12 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా ప్రపంచంలోని సుందరీమణులు మండల పరిధిలోని తీదేడు గ్రామ శివారులో గల వెల్లంకి గెస్ట్ హౌస్ లో సోమవారం సేద తీరారు. హైదరాబాద్ మహానగరం లో 110 దేశాలకు చెందిన సుందరీమణులు మిస్వరల్డ్ పోటీల్లో పాల్గొంటుండగా, ఆసియా దేశాల నుంచి వచ్చినవారు మాత్రం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లోని బుద్ధవనం సందర్శించడానికివెళుతుండగా మార్గ మధ్యలో వెల్లంకి గెస్ట్ హౌస్ లో విశ్రాంతి తీసుకోవడం కోసం ఆగారు.బౌద్ధమతంపై విశ్వాసం, బుద్ధుని చరిత్ర తెలుసుకోవాలనే ఆసక్తి గల 20 దేశాలకు చెందిన మిస్వరల్డ్ పోటీదారులు బౌద్ధ థీమ్ పార్క్ ని స్తూపంలో బుద్ధుని విగ్రహాల చెంత జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. ఏ ఎస్ పి మౌనిక పర్యవేక్షణలో సిఐ రాజు, ఎస్సై యాదయ్య లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రైమరీ స్కూల్లో చోరీ

**మల్హార్, మే 12 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం తాడిచెర్ల ఎస్సీ కాలనీ లో ప్రైమరీ స్కూల్(ఎంపీ పీఎస్) 43 ఇంచు ల టీవీని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఉదయ్ భాస్కర్, లక్ష్మీనారాయణ, మరియు వారి మిత్రబృందం చే పాఠశాలకు, విద్యార్థుల యొక్క మనోభివృద్ధికి దోహపడేలా ఈ టీవీని సదానందం ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో పాఠశాలకు ఇవ్వడము జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ టీవీని చాలా ఉపయోగకరంగా ఉంచడం జరిగింది. కానీ ఈ టీవీని దొంగలించడం వల్ల విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంతో మనోవేదనకు గురి చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో కాంప్లిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. దయచేసి ఎవరైనా టీవీ నీ అమ్మడం చేసిన అనుమానంగా టీవీ తో కనబడిన తెలియ పరచగలరు.

# అవగాహన లేమి.. తగ్గుతున్న దిగుబడి!

- **రైతులు వెనుకంజ**
- **ఇష్టానుసారంగా ఒకేరకమైన పంటల సాగు**
- **మొక్కుబడిగానే అధికారుల సూచనలు**



**కోదాడ (నినాదం) :** రైతుల అవగాహన లేమి పంటలదిగుబడిపై ప్రభావం పడుతోంది. ప్రధానంగా ఏ భూమిలో ఏ రకమైన పంటలు సాగు చేయాలో.. ఏ భూమిలో ఏ పోషకాల స్థాయి ఎలా ఉంది.. ఎలాంటి ఎరువులు, పురుగుల మందులు వాడాలన్నా విషయాలపై రైతులకు అవగాహన ఉండాలంటే తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం జిల్లా రైతాంగానికి భూసార పరీక్ష లపై ఎలాంటి అవగాహన లేకపోగా.. క్షేత్రస్థాయి లో ఉండే వ్యవసాయ అధికారులు సైతం ఈ దిశగా రైతాంగాన్ని చైతన్యపర్చడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**జిల్లాలో 83 క్లస్టర్లు..**

జిల్లావ్యాప్తంగా 83 క్లస్టర్లు ఉన్నాయి. వాటి పరిధిలో దాదాపు 6.30 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుంటాయి. జిల్లాలో సుమారు 2.70లక్షల మంది రైతులుఉన్నారు. ఏటా వర్షాకాలం, యాసంగిలో వరితో పాటు పత్తి, వేరుశనగ, కంది, పెసర, మొక్కజొన్న, మినుములు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో నేలల స్వభావం, అవసరమైన ఎరువులు, మందులు, ఏ నేలలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందోన న్నది అవగాహన లేకుండానే ఏటా ఒకేవిధమైన పం టలను రైతాంగం సాగు చేస్తోంది. చాలామంది రైతులు ఏటా పత్తి మినహా ఇతర ఏ పంటలను సాగు చేయడం లేదు. అసలు ఆ నేల పత్తి పంటకు అనుకూలమో కాదో కూడా తెలి యని పరిస్థితుల్లో సాగు చేసి నష్టపోతున్నారు.

**పరీక్షలు చేయించుకుంటేనే..**

ప్రధానంగా రైతులు పంటల సాగుపై పెడు తున్న దృష్టి.. ఆ భూమిలో ఉన్న పోషకాల స్థాయి తెలుసుకోవడంలో చూపడం లేదు. దీంతో విచ్చలవిడిగా ఎరువులను వాడడంతో పెట్టుబడి వ్యయం పెరగడం, ఎరువులు ఫలితాన్ని ఇవ్వకపోవడంతో దిగుబడి ఆశిం చిన మేర రావడం లేదు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుంటే వాటి ఫలితాల ఆధా రంగా పంటలు సాగు చేస్తే దిగుబడులు పెరు గుతాయని అధికారులు పేర్కొంటున్నారు. భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లోని ఉదజని, లవణ సూచిక పోషకాలు, నత్ర జని, భాస్వరం, పొటాష్ల లభ్యత ఏవిధంగా ఉందో తెలుసుకునే అవకాశముంటుంది. దీంతో ఏ పోషకాలు తక్కువగా.. ఏ పోషకాలు ఎక్కువగా ఉన్నాయో వాటి ఆధారంగా ఎరువులు వినియోగిస్తే సరిపోతోంది. నేల స్వభావాన్ని బట్టి అధికారుల సూచనల మేరకు వంగడాలను సైతం సాగు చేయొచ్చని. దీంతో దిగుబడి పెరగుతుందని అంటున్నారు.

# మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే విస్తృత పర్యటన

- **సీసీ రోడ్లు డ్రైనేజీల ప్రారంభోత్సవాలు**
- **యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి**
- **ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి**



**దమ్మపేట, మే 12(నినాదం న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణతో కలిసి సోమవారం అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలో మున్సిపాలిటీ పరిధిలోని ఏఎస్ఆర్ నగర్ పేరాయిగూడెం ఫైర్ కాలనీలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ద్వారా మంజూరైన ఒక కోటి ముప్పై రెండులక్షల తొంబై వేలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం కావడిగుండ్ల పంచాయతీ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన చెన్నాపురంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన ఒక కోటి ఏడులక్షల ఇరవై వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించటం జరుగుతుందని, దానికి అనుగుణంగా ఈరోజు రెండు కోట్ల నలభై లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు డ్రైనేజీలకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందులో భాగంగానే మారుమూల గిరిజన గ్రామమైన చెన్నాపురాన్ని దత్తత తీసుకుని అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలను చక్కగా సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా అతికొద్ది రోజుల్లోనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొంది పోడు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిర సౌర గిరి వికాస్ పథకం ద్వారా నూరు శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లు బోర్లు, మోటర్లు అందిస్తామని, పామాయిల్



పంట సాగు చేసేలా ప్రోత్సహించి రాయితీల ద్వారా ఎరువులు బిందు సేద్యం పరికరాలు అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించటం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలలు హాస్టళ్లలో పౌష్టిక ఆహారం అందించటం కోసం నూతనంగా మెనూ అందిస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ చదువు విలువ తెలుసుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు బానిసత్వం కాకుండా వారి వారి కుటుంబాలను సంరక్షించుకోవాలన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నారు.

ఈ క్రమంలోనే అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా మహిళా ఉద్యోగినులను ఘనంగా సన్మానించారు. పర్యటనలో భాగంగా గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ శ్రీరామమూర్తి, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ ఎం అక్షిత, ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ సలీం, ఏఈ సతీష్, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఆర్ఐ టి కృష్ణ, ఆర్ అండ్ బి డీఈ ప్రకాష్, ఏఈ రాకేష్, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మండల నాయకులు జూపల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చెయ్యండి

- **అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల పిలుపు**



**ఖమ్మం,మే 12(నినాదం న్యూస్):** కార్మిక ,కర్షక , విద్యార్థి, నిరుద్యోగ యువత, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కారం, మూడు వ్యవసాయ నల్ల చట్టాల, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సారవత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.. లిఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్లో ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు అధ్యక్షతన అఖిలపక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి,ఏఐటియుసి, సిఐటియు, టి యు సి ఐ, ఐఎఫ్టియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 11 సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలనుపరిష్కరిం చలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని,అచ్ఛాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయి,నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని,హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచీ 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయిని,2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2014-2019, 2019-2024 కాలంలో పెట్టుబడిదారుల రుణాలను 14 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసిందన్నారు. అందులో ఒక ఎస్బిఐ నుంచే 1, 87,000 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు . 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని,ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని ఆయన తెలిపారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారిందన్నారు. భారత రాజ్యాంగం లో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ నాలుగు అగ్రకులాల ఆధిపత్యాయాన్ని చలాయించుకోవడానికి చాతూర్ వర్ణ వ్యవస్థను అమలులోకి తెచ్చి అంటరానితనాన్ని పెంచి పోషించాలని కుట్రలో భాగంగా హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను బిజెపి రూపంలో ముందుకు తీసుకెళ్తుందని వారు విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి మతతత్వ శక్తులు ఎప్పుడు మతం పేరుతో దేశ సమగ్రత దెబ్బతింటుందంటూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీ విష్ణువర్ధన్, కళ్యాణపు వెంకటేశ్వరరావులి, లిటియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య, నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ , కొయ్యల శ్రీను, నగర నాయకులు కంకనాల శ్రీనివాస్ , శివ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుభానిలి, లిజిల్లా నాయకులు గౌని మోహన్ రావులిఐ ఎన్ టియుసి నగర ప్రధాన కార్యదర్శి కొమ్మెర సంగయ్య , నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కింబసర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆందోళనతో మహిళ మృతి

**- చెరువులో దూకి ఆత్మహత్య**

**కోదాడ, మే12 (నినాదం న్యూస్):** మానసిక ఆందోళనకు గురై ఓ మహిళ చెరువులో దూకి మృతి చెందిన సంఘటన కోదాడ పెద్ద చెరువులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీనివాస నగర్ కు చెందిన సుంకు రామనరసమ్మ ( 48), గత కొన్ని రోజులుగా మానసిక ఆందోళనకు గురవుతుందని సోమవారం ఉదయం సమయంలో గుడికి వెళ్ళొస్తానని చెప్పి కోదాడ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసినట్లుగా తెలిపారు. భర్త మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు.



# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**నిజామాబాద్ ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్) :** రెడ్ క్రాస్ సొసైటీ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కొనియాడారు. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్న తోట రాజశేఖర్ కు జాతీయ స్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు వరించినందుకు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆయనను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. రాజశేఖర్ సేవల గుర్తించారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిరంతరంగా సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో వేసవి కాలం లో తెసుకోవాల్సిన జాగ్రత్తలు పై రెడ్ క్రాస్ రూపొందించిన వడ దెబ్బ సూచనాపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలలో అవగాహన పెంచడంలో రెడ్ క్రాస్ చేస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో రక్తం, చేస్తున్న అనేక నిరంతర సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారులు అంకిత్, కిరణ్ కుమార్ ,



డి.ఆర్.డి.ఓ పి.డి సాయ గౌడ్ , ఏ.సి.పి వెంకట్ రెడ్డి , ఇంచార్జి ఆర్.డి.ఓ స్రవంతి , డి.పి.ఓ శ్రీనివాస్ రావు, డి.ఎం.ఎచ్.ఓ రాజశ్రీ , టి.ఎం.జి.ఓ అధ్యక్షుడు ఎన్.సుమన్, సెక్రటేరి ఎన్.శేఖర్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు , కోశాధికారి కరిపే రవీందర్, జేఆర్సీ డా.అబ్బాపూర్ రవి, రామకృష్ణ, శ్రీనివాస్, మచ్చేందర్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీమణుల పర్యటకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** చారిత్రాత్మకమైన సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన రామప్పలో మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనే సుందరి మణులు పర్యటించున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలనీ, అలాగే రూట్ మ్యాప్ ప్రకారం ఈ ప్రాంతాలను క్షుణ్ణంగా పోలీసు బృందాలు తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ -2025 సుందరిమణులు ఈ నెల 14న రామప్ప ఆలయం సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం ఈ మేరకు వారికి చేపట్టే ఏర్పాట్లపై జిల్లా ఉన్నత అధికారులతో జిల్లా ఎస్పీ శబరిష, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 14 న మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దాదాపు 35 మంది సుందరి మణులు హైదరాబాద్ నుంచి తెలంగాణ జరూర్ ఆనా.. అనే టైటిల్ తో రూపొందించిన ఏసీ బస్సులో రామప్పకు నేరుగా చేరుకుంటారని తెలిపారు. రామప్ప సందర్శించే సుందరిమణులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దగ్గరుండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. ఆయా విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిం చాలని సూచించారు. అధికారులు బాధ్యతయుతంగా తమకు అప్పగించిన విధులను సమర్థవం తంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి సుందరిమణుల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వారి పర్యటన సందర్భంగా చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. రామప్ప ఆలయ సందర్శన ప్రపంచ సుందరి మణులకు ఒక తీపి జ్ఞాపకం గా ఉండాలని, ఆ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సుందరిమణులు అబ్బురపడేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. అధికారులు తమకు కేటాయించి సీట్లలో ముందుగానే కూర్చోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు



**వైరా, మే12 (నినాదం న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అనే ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా 2009లో ప్రారంభించి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, ఇప్పటి వరకు 40,000 వేల కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఈ హాస్పిటల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ మరియు పక్క రాష్ట్రం అయిన ఏపీ నుండి కూడా అనేక వేల మంది నిరం తరం వైద్య సేవలు పొందుతున్నారు. ఈ హాస్పిటల్ ద్వారా ముగ్గురు క్యాలిఫైడ్ డాక్టర్స్, 20 మంంది సిబ్బందితో అతి తక్కువ ఫీజుతో మరియు అతి తక్కువ ఖర్చుతో కొంత మందికి పూర్తి ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మా సంస్థ తరపున ఉచితంగా కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, వీల్ ఛైర్లు, ఫ్రిజర్ బాక్సులు, ల్యాప్టాప్లు అందించడం జరుగుతుంది. ఉచిత సేవలతో పాటు ఇన్ని వేల ఆపరేషన్లు నిర్వహించేటప్పుడు బీ.పీ, షుగర్, గ్లాకామా పేషంటికి సహజంగానే చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయి. వైరాలో ఉన్న ఏకైక స్వచ్ఛంద సంస్థ మరియు ఉచిత కంటి చికిత్స నిర్వహించే సంస్థ కూడా మాదే. దానిని ఆధారంగా చేసుకోని అక్షిత అనే పేపర్ ద్వారా మా మీద చెడు రాతలు రాస్తూ డాక్టర్ని బ్లాక్మెయిల్ చేస్తూ చెడు ప్రచారం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే వ్యక్తి వేరే హాస్పిటల్ మీద కూడా చెడు రాతలు రాస్తూ డాక్టర్ని భయభ్రాంతులకి గురి చేస్తున్నారు.మాకు మీడియా మీద అపారమైనటువంటి గౌరవం, నమ్మకం కూడా ఉంది. ఇటువంటి వైరాతో సంబంధం లేని తల్లాడ మండలానికి చెందిన చలపతి గౌడ్ అను వ్యక్తి 2 పేపర్లను ఆసరా చేసుకోని డాక్టర్ల మీద చెడు ప్రచారం చేస్తున్నారు. ఈ అక్షిత పేపర్ ప్రభుత్వ గుర్తింపు ఉందా లేదా అని ఆరా తీయగలరు. అక్షిత తప్పుడు కథనాలు రాయడం ద్వారా మా హాస్పిటల్ ఇమేజ్, ప్రతిష్ట దెబ్బతింటున్నాయి. మా హాస్పిటల్ ద్వారా అనేక మంది వైద్యులు కూడా మా దగ్గర శిక్షణ పొందుతున్నారు. ఇటువంటి మంచి పేరున్న సంస్థ మీద కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. మా హాస్పిటల్ గురించి నిజానిజాలు తెలియాలంటే ప్రజలలో ఆరా తీయగలరు. దయచేసి ఆ వ్యక్తి మీద తగు చర్యలు తీసుకోని మమ్మల్ని ఆ వ్యక్తి బారి నుండి కాపాడగలరని పోలీస్ స్టేషన్లో లయన్స్ క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వండి

- **కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**సత్తుపల్లి, మే 12 (నినాదం న్యూస్) :** స్థానిక సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్ లో సి.పి.ఎం సత్తుపల్లి డివిజన్ కార్యవర్గ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు పథకం అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ఇడ్ల విషయంలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోబడకుండా అధికారులు సంబంధిత లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ కు ఇప్పటికే దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో లబ్ధిదారులను గుర్తించి తక్షణమే వారికి రుణ సౌకర్యం అందే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ఆరు గారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇస్తామని, 2000 రూపాయలు పెన్షన్ను 4000 ఇస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ రైతుబంధు ఇస్తామని, ప్రతి సంవత్సరం వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు వీటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, సి.పి.ఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, సి.పి.ఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సి.పి.ఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సి.పి.ఎం నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# ఓరుగల్లుకు విదేశీ సుందరీమణుల రాక

- రేపు వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్



వరంగల్ బ్యూరో నినాదం న్యూస్) : హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలు దేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు పరమేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి

-త్రివిధ దళాలకు మద్దతుగా శివాలయంలో ప్రత్యేక పూజలు
-అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** భారత్ పాకిస్తాన్ ల మధ్య నడుస్తున్న వార్ లో భారత సైనికులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని పట్టణంలోని శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశ్మీర్ లోని పహెల్గాం దాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అతి పురాతన శివాలయము గా పేరుపొందిన జమ్మికుంట లోని బొమ్మల గుడిలో ఆ పరమేశ్వరుడికి 108 కొబ్బరికాయలు కొట్టి 108 లీటర్ల ఆవుపాల తో ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి శివాలయం భక్తులతో కిటకిటలాడింది. వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వచ్ఛందంగా భారత సైన్యం కోసం ప్రత్యేక పూజలు చేయడం కనిపించింది. భారత సైన్యానికి అండగా ఆ భగవంతుడి ఆశీస్సులతో పాటు భారతదేశ ప్రజల ఆశీర్వాదం ఉంటుందని సైనికుల సంక్షేమం కోసం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, భారత దేశ సైనికుల సంక్షేమం కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి సైనికులను కాపాడాలని వేడుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు.



## శాంతి భద్రతల పరిరక్షణ మన అందరి బాధ్యత

-సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పెట్టొద్దు
-పీస్ సమావేశంలో సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** దేశంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని శాంతిభద్రతల రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పీస్ సమావేశంలో సిఐ రవి తెలిపారు. సోమవారం సాయంత్రం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో వివిధ పార్టీల నాయకులతో మత పెద్దల తో ఏర్పాటు చేసిన పీస్ సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రస్తుతం ఇండియా పాకిస్తాన్ ల మధ్య నడుస్తున్న వార్ నేపథ్యంలో రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జమ్మికుంట మండల పట్టణ పరిధిలో శాంతి భద్రతల రక్షణ కోసం ప్రతి ఒక్కరు సమన్వయం పాటిస్తూ ఉండాలని సిఐ సూచించారు. సోషల్ మీడియాలో అవాంఛనీయ పోస్టులు పెట్టకూడదని విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎలాంటి ప్రసంగాలు చేయకూడదని అందరు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా విద్వేషాలు సృష్టించే విధంగా ప్రవర్తిస్తే మా దృష్టికి తీసుకురావాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి తోపాటు వివిధ సంఘాల నాయకులు పార్టీల నేతలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, మే 12(నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారంనాడు హెూంగార్డ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, ఎప్పటికప్పుడు వాటిని నవీకరిస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇతర శాఖల్లో ఉన్న హెూంగార్డుల వివరాలను కూడా ఆయన తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల పనితీరుపై ఆరా తీశారు. వారు మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**చేవెళ్ల మే 12(నినాదం న్యూస్):-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ గ్రామ కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ కే రామస్వామి హాజరై మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయి ప్రజాపాలనను కొనసాగిస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పింఛను 4000 వెంటనే ఇవ్వాలని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని కౌలు రైతులకు ఇస్తామన్నా డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎరుపెక్కి పోవాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి హింస పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలి



వెల్గటూర్,మే12(నినాదం న్యూస్): ఉమ్మడి మండలం కొత్తపేట,గుల్లకోట,పాతగుడూర్,రాజారంపల్లి ,గోడిశెలపెట్ గ్రామాలలో ,ప్రభుత్వ విప్,ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సందర్శించారు,ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోళ్ల విషయంలో రైతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని,కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని ఆమె అధికారులను కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,సంజీవ్,సత్యనారాయణ,పోలోజ్ శ్రీనివాస్, శ్రావణ్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిపిపిలో భద్రత సంసిద్ధత మాక్ డ్రిల్



**చెన్నూర్ మే 12 (నినాదం న్యూస్):** ఇటీవల మన దేశంలో చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా జైపూర్ మండల కేంద్రంలోని ఎస్ టి పి పి లో భద్రత సంసిద్ధత కోసం డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ సిబ్బంది,సిఐఎస్ఎఫ్ ఫోర్స్ ను కలుపుకుని సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.అనంతరం దీనికి అనుగుణంగా ప్లాంట్ ఉన్నత అధికారులు ఉద్యోగులకు విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా తమను తాము రక్షించుకోవడంతోపాటు వివిధ అంశాలపై రిస్క్యూ టీం తో అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్ లో వివరించారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చందర్ సర్కార్ మాట్లాడుతూ దేశంలోని ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పవర్ ప్లాంట్ వంటి దేశానికి ఆర్థిక వెన్నుదన్నుగా ఉన్న సంస్థలలో డ్రోన్ల ద్వారా లేదా మిస్సైల్ వంటి వాటి ద్వారా దాడులు జరిపే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని తెలిపారు. అనుకోని విధంగా ప్రమాదాల బారిన పడిన వారికి సత్వరమే కృత్రిమ శ్వాస, సి పి ఆర్ వంటి ప్రథమ చికిత్సలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ యాజమాన్యం, అధికారులు, పోలీస్ సివిల్ అధికారులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు



**చెన్నూర్ మే 12 (నినాదం న్యూస్):** అడవులు, ప్లాంటేషన్ లలో పేరుకుపోయే ప్లాస్టిక్,ఇతర వ్యర్థ పదార్థాలతో పర్యావరణం కాలుష్యం కావడమే కాకుండా వన్య ప్రాణులకు హాని కలుగుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీ.శ్రావణి అన్నారు.అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం జైపూర్ మండలంలోని కాన్కూరు సమీపంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం మార్గాల మీదుగా వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయ వద్దన్నారు. ప్లాంటేషన్లలో మద్యపానం నిషేధమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్లాంటేషన్లలో మద్యం సేవించి ఖాళీ సీసాలు,ఇతర ప్లాస్టిక్ పదార్థాలను పడేస్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. ఇట్లాంటి చర్యలను నియంత్రించడానికి, పలువురికి అవగాహన కలిగించడానికి అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ లో పేరుకుపోయిన ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు తొలగింపు కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, కాగజ్ నగర్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ ఎడ్ల లక్ష్మణ్, బెల్లంపల్లి ప్లాంటేషన్ మేనేజర్ వి సునీత, ఫీల్డ్ సూపర్ వైజర్ లు, వాచర్లు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు ప్రశంసనీయం



**మంచిర్యాల ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్)** ఆసుపత్రులలో నర్సుల సేవలు ఎంతో కీలకమని, రోగులు త్వరితగతిన వ్యాధి నుంచి కోలుకోవడంలో నర్సుల పాత్ర ప్రముఖమని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆర్కె 8 డిస్పెన్సరీలో డాక్టర్ రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన వచ్చేసి ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ గారి స్మదినోత్సవాన్ని అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా ఆర్కే 8 డిస్పెన్సరీలో వేడుకలు నిర్వహించుకోవడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేమన్నారు. వైద్య రంగంలో డాక్టర్లతో పాటు నర్సులు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సేవలందిస్తూ, వ్యాధుల నుండి బయటపడే విధంగా చేస్తున్నారని వారి అనేకమంది కాపాడడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు జనరల్ మేనేజర్ గారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఉత్తమ స్టాఫ్ నర్సులుగా ఎంపిక కాబడిన ధనలక్ష్మి, నాగమణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ శ్రీ బాజీ సైదా , డీజీఎం (ప )శ్రీ పి అరవింద రావు, డాక్టర్ మురదర్, ఆస్పత్రి పిట్ పిట్ కార్యదర్శి విజయలక్ష్మి గారు మరియు ఇతర అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వస్తున్నారని హడావుడిగా పనులు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 12(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలకేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇళ్లు ప్రారంభోత్సవానికి సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వస్తున్నారనే సమాచారంతో అధికారులు హడావుడిగా పనులు చేపట్టారు. లబ్దిదారులకు ఆదర్శ వంతంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం మండలానికో నమూనా ఇళ్లును మంజూరు చేసింది. ఎప్పుడో నిర్మించి లబ్దిదారులకు నమూనా ఇంటిని చూపించాల్సిన అధికారులు పనులను నిర్లక్ష్యం చేశారు. సోమవారం మంత్రి రాక సందర్భంగా ఉదయమే హడావుడిగా బోర్డు రాయడం, తలుపులు బిగించడం, మరుగుదొడ్డి కోసం సెప్టిక్ ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం రోజే చేపట్టడం విశేషం. హడావుడిగా చేసిన పనులలో ఏమాత్రం నాణ్యత ఉంటుందోనని కార్యాలయానికి వచ్చిన ప్రజలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పట్ల మండల వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు అసలు ఉన్నారా లేదా అని అనుమానం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజలకు నమూనా గృహం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న దుద్దిల్ల శీను బాబు



**మల్హర్ మే 12 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం పెద్దతుండ్ల గ్రామంలో శ్రీ దత్తాత్రేయ ఆలయంలో దుద్దిల్ల శీను బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఇందులో మండల ప్రెసిడెంట్ బడితల రాజయ్య, మాజీ జడ్పిటిసి రాజిరెడ్డి, పాక్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ మలహర్రావు, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల రవీందర్, రమణారెడ్డి, పాల్గొన్నరు.

## నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులను కోరారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణన్ ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్ తో చర్చించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని కోరారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని కోరారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదన్నారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. దీనిపై కమిషనర్ ఆర్. వి. కర్ణన్ సానుకూలంగా స్పందించడం జరిగినది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియచేసారు. అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, మే 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నర్సుల దినోత్సవం (%×త్వతీఅఫ్ఆశీఖ్రీ చీబతీంవం ఖు఑%) అనేది ప్రతి సంవత్సరం మే 12న ప్రపంచవ్యాప్తంగా నర్సుల కృషిని, సేవాభావమును గుర్తించుటకు నిర్వహించుకునే ప్రత్యేక కార్యక్రమమని పేర్కొన్నారు. ఆధునిక నర్సింగ్ పద్ధతులకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం సందర్భంగా వారి సేవా దృక్పథాన్ని గౌరవిస్తూ నర్సులు రోగులపట్ల చూపించే ప్రేమ, అభిమానం ముఖ్యంగా కరోనా సమయం లో ఇంటివారు సైతం దూరం గా ఉన్నప్పటికీ వైద్య బృందం అహర్నిశలు తమ సేవలను అందించారని ఈ సందర్భం గా గుర్తుచేశారు. వారి యొక్క అంకితభావం, కరుణ, రోగులకు అందించే అపారమైన సేవల ను సొంటి రెడ్డి పున్నారెడ్డి పలువురు నర్సులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

# ఇందిరమ్మ..! ఏమైందమ్మా ఇల్లు..!

- ఇందిరమ్మ గృహ నిర్మాణంలో ప్రభుత్వం మెలికలు
- లబ్దిదారుల సంఖ్య లక్షలు- అర్హులైన అభ్యర్థులు వందలు
- వచ్చేది వర్షాకాలం..శిథిలావస్థలో ఇండ్లు.. పూరి గుడిసెలు
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపణ





వనపర్తి ప్రతినిధి, మే 12(నినాదం న్యూస్) స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు, గూడు, గుడ్డకు దిక్కులేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా మాయ మాటలు, గారడీ కథలు చెప్పి ఓట్ల దండుకొని అధికారంలోకి రావడం తప్ప పేద ప్రజల కనీస అవసరాలు నెరవేర్చకపోవడం దౌర్భాగ్యమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలైందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అత్యాశకే గురయ్యారని ఆరోపించారు. ప్రస్తుతం సొంత ఇంటి కల నెరవేరుస్తామని, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణానికి గుండు సున్నా చూపిస్తుందని దుయ్యబట్టారు.
ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు కూడా పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కొన్ని లక్షల కోట్ల మంది పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణాలు చేపడుతున్నాడని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, అనిధులను అడ్డగోలుగా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ తర్వాత గృహ నిర్మాణ పథకానికి తూట్లు పొడిచిందన్నారు. ప్రజా పాలనలో దాదాపు 50 లక్షల దరఖాస్తులు ప్రజలు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం చేతకాక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మొక్కుబడిగా గ్రామాలలో ఒక్కరు లేదా ఇద్దరికీ మాత్రమే ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొదటి విడతలో ప్రతి మండలంలో కేవలం ఒక గ్రామం మాత్రమే ఎంపిక చేసి ఆ గ్రామంలో కూడా ఒకరిద్దరు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిందని అన్నారు. మూడు దశల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అంతర్యం ఏముందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎల్ 1 కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వకుండా నిర్మాణాలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఎల్ 1 కింద ఇంటి స్థలం కలిగిన ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఎల్ 2 కింద ఇల్లు ఇంటి స్థలం లేని లబ్ధిదారులను గుర్తించిందని,ఎల్ 3 లో పక్కా ఇల్లు కలిగిన లబ్ధిదారులు, ఇంటి స్థలం కలిగిన లబ్ధిదా రు లు, బ్యాంకుల్లో 50 వేల రుణం అప్పు ఉన్న లబ్ధిదా రులు, ద్విచక్ర వాహనం, రెండున్నర ఎకరాల భూమి, ట్రాక్టర్, కార్లు కలిగిన లబ్ధిదారులను గుర్తించిం దన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ విషయం చెప్పకుండా ఎన్నికల తర్వాత దొంగ నాటకాలకు తెరలేపుతుందని మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఎలాంటి కొర్రీలు, కండిషన్లు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను గమనించి కేవలం మొక్కుబడిగా ఈ పథకాన్ని ఎక్కడో ఒకచోట కొంతమందికి మాత్రమే లబ్ది చేకూరే విధంగా అమలు చేస్తుందని అన్నారు. 400 చదరపు గజాల కంటే తక్కువ 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణం గల ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హత లేదనీ, కేవలం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని పేర్కొన్నారు. ముందే వర్షాకాలం, ఈదురు గాలులు, భయంకరమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు పూరి గుడిసెల్లో, మట్టి మిద్దెలలో బిక్కు బిక్కుమని కాలం వెలదీస్తున్నారని చెప్పారు. అలాంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో ఎంపిక చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలోని నాయకులకు, కార్యకర్తలకు ఈ పథకంలో చోటు కల్పించిందని గుర్తు చేశారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులకే ఈ పథకం అప్పజెప్పిందని, అయినా కూడా ఈ పథకం అభాసుపాలు పాలవుతుందని అన్నారు. ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయ లేదని, ఇల్లు నిర్మించిన కూడా బిల్లు రాలేదని లబ్ధిదా రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ప్రతి నియోజకవర్గంలో కుంటి సాకు చెప్పుకోవడానికి మాడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని నిర్మించిందని, అలాంటి మోడల్ హౌస్ పేద ప్రజలకు ప్రభుత్వమే సొంతంగా నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూ లంగా సిమెంటు, ఇనుము, ఇసుక, కంకర, ఇటుక ధరలతో ప్రజలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోలే కపో తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్వయంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రతి ఒక్కరికి నిర్మించి ఇవ్వాలని, అప్పుడే ప్రభుత్వం చిత్తశుద్ధి బయటపడు తుందని అన్నారు. కేవలం దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాని ఆవాస్ యోజన పథకం అద్భుతంగా అన్ని రాష్ట్రాల్లో అమలవుతుందని, ఈ పథకం కింద అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధు లు మంజూరు చేస్తుందని చెప్పారు. ఆ నిధులను రాష్ట్రం పక్కదారి పట్టిస్తూ పేద ప్రజలకు గృహ నిర్మా ణం లేకుండా గుడ్డిగా మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏసీబీకి పట్టుబడ్డ సూర్యాపేట డిఎస్పి సీఐ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12 ( నినాదం న్యూస్) సూర్యాపేట పట్టణంలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. జిల్లా కేంద్రంలో కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం ప్రైవేట్ ఆసపత్రులపై ఆకస్మిక తనిఖీలు జరిగిన నేపథ్యంలో జిల్లాలోని అర్హత లేని డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు స్వతహాగా మూసివేయగా ఓ స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు అర్హత లేకుండానే స్కానింగ్ సెంటర్ నిర్వహించి కోట్ల రూపాయలు సంపాదించాడన్న ఆరోపణలు పెద్ద ఎత్తున జిల్లాలో వెలువడ్డాయి. ఈ తరుణంలో వైద్యులు డిఎస్పి పార్థసారధికి టౌన్ సిఐ రాఘవులకి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన పట్టణ సిఐ రాఘవులు డి.ఎస్.పి వద్ద సెటిల్మెంట్ చేసుకోండి అంటూ పంపించాడని ఏసీబీ డి.ఎస్.పి. జగదీష్ చందర్ తెలిపారు. సోమవారం డిఎస్పి కార్యాలయంలో రెండున్నర గంటల పాటు విచారణ చేసిన ఏసీబీ అధికారులు సూర్యాపేట టౌన్ సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఫిర్యాదుదారుడు నుండి 25 లక్షల రూపాయలు డిమాండ్ చేసి చివరిగా 16 లక్షలు కుదిరించినట్లు వెల్లడించారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన పిటిషన్ మేరకు విచారణ చేసి పట్టణ సిఐ రాఘవులు డి.ఎస్.పి పార్థసారధి పై కేసు నమోదు చేసి కస్టడీలో ఉంచామని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో నల్లగొండ ఏసీబీ ఏఎస్పీ కమలాకర్ రెడ్డి, నల్గొండ ఏసీబీ రేంజ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్

**హంద్రీనీవా పనులను పక్కనపడేశారు..దీనిపై దమ్ముంటే చర్చకు రావాలన్న కాల్వ**

**అనంతపురం, (నినాదం):** :హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు- ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి. రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీ-వల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు- బీటీపీకి కృష్ణా జలాల తరలింపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## కరాచీ బేకరీ షాపుపై దాడి

### పేరు మార్చాలని డిమాండ్

**హైదరాబాద్, (నినాదం):** కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా దేశంలోని అనేక నగరాల్లో కరాచీ బేకరీ తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చిన ఒక ఫ్యామిలీ దీనిని స్థాపించిన సంగతి తెలిసిందే. అయితే పక్కన పాకిస్థానుతో భారత్ యుద్ధం చేస్తున్న సమయంలో దాయాది దేశంలోని ఒక నగరం పేరును కలిగి ఉండటంపై దుమారం కొనసాగుతోంది. ఇక అసలు విషయానికి వస్తే కరాచీ బేకరీని 1953లో సింధీ వ్యాపారవేత్త ఖాన్ చంద్ రమ్నాని స్థాపించిన సంగతి తెలిసిందే. తాము 100 శాతం ఇండియాలో పుట్టి సంస్థగా కరాచీ బేకరీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ కొందరు మాత్రం సదరు వ్యాపార సంస్థపై దాడులను మాత్రం ఆపటం లేదు. దాదాపు 70 ఏళ్ల నుంచి కరాచీ పేరుతో కొనసాగిస్తున్న వ్యాపార పేరును మార్చుకోవాలంటూ శనివారం దాదాపు 10 మంది బీజేపీ కార్యకర్తలు దాడికి దిగారు. ఈ క్రమంలో నగరంలోని వారికి చెందిన ఒక బేకరీ నేమ్ బోర్డును ధ్వంసం చేస్తూ దాడికి తెగబడ్డారు. దీనికి తోడు హైదరాబాదుతో పాటు- విశాఖలోని కరాచీ బేకరీ షాపుల ఎదుట నిరసనకారులు బిజినెస్ పేరు మార్చుకోవాలంటూ డిమాండ్ చేశారు. శత్రుదేశంలోని ఒక నగరం పేరును కొనసాగించటాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ కార్యకర్తలు శంషాబాద్ ప్రాంతంలోని ఒక కరాచీ బేకరీపై దాడి చేస్తూ పాకిస్థాన్ మర్దాబాద్, భారత్ మాతా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ దాడికి యత్నించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో నిరసన కారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు బేకరీ పేరు ఉన్న బోర్డును ధ్వంసం చేస్తున్న విజువల్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ దాడిలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు సేఫ్ గా ఉన్నారని, పెద్దగా ఆస్తినష్టం కూడా జరగలేదని పోలీసులు చెప్పారు. సకాలంలో అక్కడికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చినట్లు- వారు వెల్లడించారు. మరోపక్క బేకరీ యజమానులు ఇది తమ తాతాల కాలం నుంచి వస్తున్న వ్యాపారమని, తమకు అండగా నిలబడాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా పేరు మార్పు విషయంలో తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

**వందబెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్ హాస్పిటల్ భవనం నిర్మాణానికి**

## మంత్రి దామోదర శంకుస్థాపన

**వికారాబాద్, (నినాదం):** పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటు-న్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే ప్రక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు- చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు , ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు- చెప్పారు. ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్‌లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు- చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు-, మరో 2300 పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు- వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు- చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు- పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు







వైరా, మే 12 (నినాదం న్యూస్) :వైరా మండలం గొల్లేన పహాడ్ లో భారతదేశం రక్షణలో భాగంగా సైనికులుగా పనిచేసేందుకు. గత 20 సంవత్సరాల కాలంలో ఈ గ్రామానికి చెందిన యువకులు అమరనేని మురళి, కంచర్ల ప్రసాద్, కొనిదన రామకృష్ణ, శివకృష్ణ, రాజవరపు శ్రీరామ్, కంచర్ల వెంకటేశ్వర్లు తోపాటు మరో పది మంది మంది యువకులు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలైన చండీగర్, జమ్మూ కాశ్మీర్, డేహ్రాడున్, సరిహద్దుల్లో సైనికులుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి విశిష్ట సేవలు అందించారు. ఇట వల కాలంలో భారతదేశ సరిహద్దు రాష్ట్రమైన జమ్మూ కాశ్మీర్లో భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు చేసి భారతీయులను హతమార్చడంతో ప్రధాని మోడీ పాకిస్థాన్ పై యుద్ధం ప్రకటించారు. దీంతో సైనికులు ధైర్య సాహసాలు ప్రదర్శించి ఉగ్రవాదుల శిబిరాలపై



దాడులు నిర్వహించి ఆపరేషన్ సింధూర్ సక్సెస్ చేశారు. దీంతో సైనికుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

**మది సైనికులు వారి అనుభవాలు వారి మాటల్లో**

దేశ రక్షణ కోసం..
- గంగసాని రాధాకృష్ణ,

సైనికుల తల్లిదండ్రులు భారత దేశ రక్షణ కోసం గత 15 సంవత్సరాల క్రితం తమ కుమారుడు రాజేష్, సైనికుడిగా పంపించానని దేశానికి సేవలు అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇటీవల కాలంలో భారతదేశ సరిహద్దులోని జమ్మూ కాశ్మీర్లో టూరిజం ప్రాంతంలో భారతీయులను హతమార్చడం చాలా బాధాకరమని అన్నారు. భారతదేశ ప్రధాని మోడీ సారధ్యంలో పాకిస్తాన్ దేశం ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. దేశ రక్షణ కోసం తమ కుమారుడు తోపాటు గ్రామంలోని మరికొంతమంది సైనికులు యుద్ధంలో పాల్గొనటం ఎంతో గర్వకారణమనీ అన్నారు. దేశ రక్షణ కోసం నేటి యువత ముందుకు రావాలని కోరారు.

ఉగ్రవాదులపై దాడులు ..
-కంచర్ల ప్రసాద్ రిటైర్డ్ సైనికుడు

దేశ రక్షణ కోసం 24 సంవత్సరాల క్రితం సైనికుడిగా బాధ్యతలు చేపట్టటం జరిగిందని తెలిపారు. భారతదేశ బోర్డర్ లైన పాకిస్తాన్, చైనా, జమ్ము కాశ్మీర్,చండీగర్, రాజస్థాన్,బోర్డర్లలో పనిచేశారని తెలిపారు. గతంలో రెండు మూడు సార్లు భారతదేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులపై దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశ సరిహద్దు రాష్ట్రమైన జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతీయులపై దాడులు నిర్వహించి హతమార్చడం బాధాకరమని అన్నారు. నేను గత మార్చి 31వ తేదీన సైనికుడిగా ఉద్యోగ విరమణ చేయటం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మరల తమకు అవకాశం ఇస్తే మరల సైనికుల్లో చేరి దేశ రక్షణ కోసం పోరాటం చేస్తానని తెలిపారు. తనకు ఇప్పటికే విధుల్లో చేరాలని సైనిక సోల్జర్స్ బోర్డు నుంచి సమాచారం అందిందని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ లో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సైనికుడు సోదరి మాటల్లో 3.అమల సైనికుడు రాజేష్, సోదరి భారత దేశ రక్షణ కోసం తన అన్న రాజేష్ సైనికుడిగా చేరి సేవలు అందించడం గర్వంగా ఉందని తెలిపారు. కుటుంబాన్ని తల్లిదండ్రులను వదిలి భారతదేశ రక్షణ కోసం సైనికుడిగా విధులు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఇటీవల కాలంలో జమ్మూ కాశ్మీర్ టూరిజం ప్రాంతంలో భారతీయులను పాకిస్తాన్ ఉగ్రవాదులు హతమార్చడం ఎంతో కలిసివేసిందని అన్నారు. భారతదేశ ప్రధాని మోడీ సారధ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం చేపట్టటం అభినందనీయం అన్నారు. తన అన్న సైనికుడిగా యుద్ధంలో పాల్గొనడం గొప్పగా ఉందని తెలిపారు

20 సంవత్సరాల కాలం నుంచి..
- నల్లమోతు వెంకటనారాయణ, స్థానికులు

వైరా మండలం గొల్లెన్నపహాడ్ గ్రామం నుంచి గత 20 సంవత్సరాల కాలం నుంచి 16 మంది యువకులు సైనికులుగా పనిచేశారని తెలిపారు దేశ రక్షణ కోసం మా గ్రామం నుంచి అమరనేని మురళి సైనికుడు యువతను ప్రోత్సహించి 16 మంది యువకులు ను సైనికులుగా తయారు చేశారని తెలిపారు.16 మంది లో కొంతమంది పదవి విరమణ పొందిన మరి కొంతమంది యువకులు దేశ రక్షణలో భాగంగా ప్రధాని మోడీ ప్రకటించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో సైనికులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడం ఎంతో గొప్పగా ఉందని తెలిపారు.

**ఉద్రిక్తతలు తగ్గడంతో**

## సానుకూల ధోరణి

**భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు**



**ముంబై., (నినాదం):** భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని ఆవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8??? పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

### 106 కిలోల గంజాయి సీజ్

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచా రంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజా యిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టు-బడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటు-ందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీ రింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేం`కు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధా న నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తోపాటు- ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎ-కె-÷-సజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని వెల్లడించారు.

**బడుగు జీవికి పుట్టెడు శోకం!**

## పేదోళ్ల ఇండ్లే లక్ష్యంగా కూల్చివేతలు

**కూలి నాలి చేసుకొనేటోల్లం మా ఇంటిని కూల్చోదంటూ సొమ్మసిల్లిన మహిళ**










**జవహర్ నగర్, మే 12( నినాదం న్యూస్):** కూలినాలి చేసుకొనేటోల్లం చిన్నపాటి రేకుల ఇంటిని నిర్మించుకుంటే మాపైనే మీ ప్రతాపమా? మేమెట్ల బతకాలి అంటూ రెవెన్యూ అధికారులను జవహర్ నగర్ ప్రజలు ప్రశ్నించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదోళ్ల ఇల్లే లక్ష్యంగా పెట్టుకొని బుల్డోజర్ తో నేలమట్టం చేయడం దుర్మార్గమని పైసా పైసా గూడ పెట్టుకుని గూడు కట్టుకుంటుంటే నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో నిరాశ్రయలం అవుతున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బతుకులు మారుస్తుందనుకుంటే పేదవాళ్ళని టార్గెట్ చేయడం ఏమిటని దుమ్మెత్తి పోశారు. కాప్రా తహసిల్దార్ సుచరిత ఆధ్వర్యంలోజవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెవెన్యూ అధికారుల సమక్షంలో సోమవారం పలు కట్టడాల కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ప్రజలు కన్నెర చేస్తూ కార్పొరేషన్ లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతకాల్సిందేనా? ఏండ్ల నాటి నుంచే జీవనం సాగిస్తున్న ఇంకా భయం గుప్పెట్లోనే కాలం వెళ్లదీయాలా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నలు సంధిస్తున్నారు. బాలాజీ నగర్ లో పేద మహిళ గడ్డమీద బుచ్చమ్మ రేకుల ఇంటిని నిర్మించుకుంటే రెవెన్యూ అధికారులు వచ్చి బుల్డోజర్ తో కూల్చడానికి రావడంతో సారు మా ఇంటిని కూల్చొద్దు మా జీవితాలు ఆగమవుతాయి వద్దంటూ వేడుకున్నా పట్టించుకోకుండా కూల్చివేస్తుండడంతో బుచ్చమ్మకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో హుటాహుటిన దావకానకు తరలించారు. ఆమె పరిస్థితి ఆందోళ ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. రెవెన్యూ అధికారుల అత్యుత్సాహంతో పేద ప్రజలు హతాలెత్తిపోతున్నారంటూ జవహర్ నగర్ ప్రజల మండిపడ్డారు. కూల్చివేతలు ఆపకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రజల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నిద్రపోయే ముందు

# కివీలు తింటే !

పండ్లు అనగానే అరటిపండ్లు, ఆపిల్స్, ద్రాక్ష ఇలాంటి పండ్ల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ, మనం ఎక్కువగా తీసుకోని పండ్లు మన ఆరోగ్యానికి ఎంతగానో హెల్ప్ చేస్తాయి. అలాంటివాటిలో కివీ ఒకటి. వీటిని తీసుకుంటే ఏయే లాభాలుంటాయో తెలుసుకోండి.

నిద్రపోయే ముందు రెండంటే రెండు కివీలు తింటే కొలెస్ట్రాల్, బరువు తగ్గడమే కాదు, ఇంకెన్నో సమస్యలు దూరమవుతాయట 2కివి పండ్లు అనగానే ఇది వరకటి రోజుల్లో ఎక్కడోచోట మాత్రమే దొరికేవి. కానీ, ప్రజెంట్ సూపర్ మార్కెట్స్, ఆన్ లైన్ ప్లాట్‌ఫామ్స్ ఇలా ఎక్కడైనా చాలా ఈజీగా దొరుకుతున్నాయి. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. మరీ ముఖ్యంగా రాత్రుళ్లు పడుకునేటప్పుడు తీసుకోవడం అది కూడా 4 వారాల పాటు తీసుకుంటే ఎక్కడలేనన్నీ లాభాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. మరి ఆ లాభాలేంటి.. వాటిని మిస్ చేసుకోవద్దొంటే ఏం చేయాలో తెలుసుకోండి.




**బ్లడ్ షుగర్**




అంతేకాదు, కివీ పండ్లలో లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీని వల్ల రక్తప్రవాహంలో నెమ్మదిగా చక్కెర విడుదలవుతుంది. ఈ కారణంగా రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉంటాయి. వీటిని తినడం వల్ల స్వీట్ క్రేవింగ్స్ తగ్గి అతిగా తినడం వంటి సమస్యలు దూరమవుతాయి. ఆకలి తగ్గుతుంది.

**కొలెస్ట్రాల్**



కివీ పండ్లల కెరోటినాయిడ్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. బాడీలో ఫ్యాట్ పెరిగితే చాలా సమస్యలు వస్తాయి. అయితే, ఈ పండ్లు తినడం వల్ల ఫ్యాట్ వల్ల వచ్చే సమస్యల్ని దూరం చేయొచ్చు. దీంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌ని కూడా తగ్గించొచ్చు.

**జీర్ణ సమస్యలు**



ముందుగా చెప్పుకున్నట్లుగా ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా జీర్ణ సమస్యలైన కడుపు నొప్పి, మలబద్ధకం, అసిడిటీ, గ్యాస్ సమస్యలు రావు. ఇందులో సోల్యూబుల్, ఇన్‌సోల్యూబుల్ ఫైబర్ జీర్ణ సమస్యల్ని దరిచేరనివ్వదు.

**బరువు తగ్గడం**




కివీ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీంతో ఎవరైతే కేలరీలు తగ్గించుకోవాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫ్రూట్. అంతేకాకుండా, దీనిలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల చాలాసేపటి వరకూ కడుపు నిండుగా ఉంటుంది. దీంతో జంక్ ఫుడ్ తినరు. బరువు కూడా ఈజీగా తగ్గుతారు.

మిరాకిల్ స్లీప్ ఫ్రూట్

కొంతమంది హెల్త్ ఎక్స్‌పర్ట్స్ కివీని మిరాకిల్ స్లీప్ ఫ్రూట్ అని చెబుతుంటారు. ఎందుకంటే, వీటిలో నిద్రకి హెల్ప్ చేసే ఎన్నో గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా సెరోటోనిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినడం వల్ల మానసిక స్థితి మెరుగ్గా మారి రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. అదే విధంగా, ఈ పండు తింటే నిద్రకి హెల్ప్ చేసే మెలటోనిన్ కూడా అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు వీటిని తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగ్గా మారుతుంది. హాయిగా నిద్రపోతారు. కివీలోని విటమిన్ సి, పాలీఫెనాల్స్, ఆక్సీకరణ ఒత్తిడి, వాపుని తగ్గించి నిద్రలేమి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల బ్రెయిన్ పనితీరు మెరుగ్గా ఉంటుంది.

# బ్లాక్ కాఫీలో ఇది కలిపి తాగితే చాలు..

## 15 రోజుల్లో బరువు....!



బ్లాక్ కాఫీ ఎంత ఆరోగ్యకరమైనప్పటికీ దాంతో పాటు నెయ్యి కలిపి తీసుకుంటే పదింతల ఆరోగ్యాన్ని పొందవచ్చు అంటున్నారు ఫిట్ నెస్ కోచ్ నితేశ్ సోని. పరగడుపున బ్లాక్ కాఫీ తాగే అలవాటున్న వాళ్లు ఓ చిన్న చిట్కా ఫాలో అయితే బరువు తగ్గడంతో పాటు ఫ్యాటీ లివర్, కాల్షియం సమస్యలూ తగ్గిపోతాయని చెబుతున్నారు.బ్లాక్ కాఫీలో ఒక పదార్థం కలిపి తాగితే చాలు, ఫిట్ నెస్ కోచ్ చెప్పిన చిట్కాతో 15 రోజుల్లో బరువు తగ్గుతారు

చాలా మందికి ఉదయం లేవగానే వేడి వేడి కాఫీ తాగందే రోజు మొదలు కాదు. బెడ్ కాఫీతోనే రోజుని మొదలు పెట్టే వాళ్లూ ఉన్నారు. రోజంతా కనీసం ఐదారు కప్పుల కాఫీ తాగకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. అయితే..ఇందులో కూడా రకరకాల కాఫీలు ఉంటాయి. కాస్తంత హెల్త్ కాన్షియస్ గా ఉంటే బ్లాక్ కాఫీ తీసుకోవడానికే ఇష్టపడతారు. అందులో కెఫైన్ తక్కువగా ఉంటుంది. గుండెకీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాస్త చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మంచిది అని బ్లాక్ కాఫీ తాగేస్తుంటారు.

ముఖ్యంగా ఫిట్ నెస్ కోసం చూస్తున్న వాళ్లు ఈ నియమాన్ని కచ్చితంగా పాటిస్తారు. అయితే..బ్లాక్ కాఫీ ఎంత ఆరోగ్యకరమైనప్పటికీ దాంతో పాటు నెయ్యి కలిపి తీసుకుంటే పదింతల ఆరోగ్యాన్ని పొందవచ్చు అంటున్నారు ఫిట్ నెస్ కోచ్ నితేశ్ సోని. పరగడుపున బ్లాక్ కాఫీ తాగే అలవాటున్న వాళ్లు ఓ చిన్న చిట్కా ఫాలో అయితే బరువు తగ్గడంతో పాటు ఫ్యాటీ లివర్, కాల్షియం సమస్యలూ తగ్గిపోతాయని చెబుతున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ ఘీ కాఫీ గురించి వివరించారు. ఎలా తయారు చేసుకోవాలి ఎన్ని రోజులు తాగాలన్నదీ చెప్పారు.

మొటిమలు దూరం చేసే

# చియాసీడ్స్!



మనం ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని ఫుడ్స్ హెల్ప్ చేస్తాయి. అవే మన స్కిన్‌కేర్‌లో కూడా యాడ్ చేసే కొన్ని పదార్థాలు ఉన్నాయి. వీటితో చాలా లాభాలుంటాయి. అలాంటివాటిలో చియాసీడ్స్ కూడా ఒకటి.ఎండాకాలంలో చర్మాన్ని చల్లగా మార్చి మొటిమలు, ముడతల్ని దూరం చేసే చియాసీడ్స్, ఎలా వాడాలంటే ?చియాసీడ్స్.. బరువు తగ్గించడంలో ఇవి కీ రోల్ పోషిస్తాయి. అంతేకాదు, వీటిని వాడడం వల్ల స్కిన్ డీటాక్స్ అవుతాయి. ఈ చియా సీడ్స్‌లో ఎసెన్షియల్ న్యూట్రియెంట్స్, యాంటీ ఆక్సిడెంట్స్, హైడ్రేటింగ్ ప్రాపర్టీస్ గుణాలు ఉన్నాయి. ఇవి చర్మంలోని టాక్సిన్స్‌ని దూరం చేసి స్కిన్ గ్లో అయ్యేలా చేస్తాయి. వీటిని వాడడం వల్ల స్కిన్ ఎలా డీటాక్స్ అయి స్కిన్ హెల్దీగా ఎలా మారుతుందో తెలుసుకోండి.



**ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు**



చియా సీడ్స్‌లో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు ఉంటాయి. ఇవి స్కిన్‌ని డీటాక్సీఫై చేస్తాయి. ఈ చిన్న గింజల్లో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్‌లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని కాపాడతాయి. ఇవి స్కిన్ సెల్స్‌ని డ్యామేజ్ కాకుండా, ముందుగానే వచ్చే వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. పొల్యూషన్, యూవీ కిరణాలు, సరిలేని డైట్ కారణంగా వచ్చే సమస్యల్ని చియా సీడ్స్ దూరం స్కిన్ తాజాగా కనిపించేలా చేస్తుంది. రెగ్యులర్‌గా చియా సీడ్స్‌ని తీసుకుంటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గి బాడీ నేచురల్‌గా డీటాక్స్ అయ్యేలా చేస్తుంది. దీంతో హెల్దీ, రేడియెంట్ స్కిన్ మీ సొంతమవుతుంది.

**ఇన్‌ఫ్లమేషన్ తగ్గేందుకు**



చియా సీడ్స్‌లో ప్లాంట్ బేస్డ్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇందులో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇందులోని ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎరుపుదనం, ఇరిటేషన్, యాక్నే సమస్యల్ని తగ్గిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ కారణంగా స్కిన్ ప్రాబ్లమ్స్, ఎగ్జిమా, సోరియాసిస్, యాక్నే సమస్యలకి కారణమవుతుంది. అయితే, చియాసీడ్స్‌ని డైట్‌లో యాడ్ చేస్తే స్కిన్ సాఫ్ట్ అండ్ స్మూత్‌గా మారుతుంది. చియా సీడ్స్‌లో జింక్ ఉంటుంది. ఇది ఆయిల్ ప్రొడక్షన్‌ని రెగ్యులేట్ చేస్తుంది. దీని వల్ల ఎక్స్‌ట్రా సెబమ్‌ని కంట్రోల్ చేస్తుంది. దీంతో యాక్నే, బ్రేకౌట్స్, స్కార్స్‌ని తగ్గిస్తుంది. ఈ గింజల్లో విటమిన్ ఈ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల స్కిన్‌ని కాపాడుకోవచ్చు. స్కిన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. దీనిని తీసుకోవ డం వల్ల నేచురల్ క్లెన్సర్‌లా పని చేస్తుంది.

**హైడ్రేట్‌గా ఉండేందుకు**

స్కిన్ హైడ్రేట్‌గా ఉంటే టాక్సిన్స్ ఈజీగా బయటికి వెళ్లిపోతాయి. దీని వల్ల స్కిన్ క్లియర్‌గా మారుతుంది. చియా సీడ్స్‌లో నీటిని అబ్జార్బ్ చేసే గుణం ఉంటుంది. వీటిని నీటిలో వేసి నానబెట్టినప్పుడు అవి జెల్‌లా మారతాయి. వీటిని తీసుకున్నప్పుడు స్కిన్ హైడ్రేషన్‌గా మారుతుంది. స్కిన్ కూడా ప్లంపీగా మారుతుంది. సాఫ్ట్ అండ్ డీటాక్స్ అవుతుంది. దీంతో పాటు చియా సీడ్స్ ఇన్ఫ్యూజ్డ్ స్కిన్ కేర్ ప్రోడక్ట్స్ మాయిశ్చర్‌ని లాక్ చేస్తుంది. దీని వల్ల డ్రైనెస్ తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ తగ్గుతుంది. చియా సీడ్స్‌ని తీసుకోవడం వల్ల గట్ హెల్త్ మెరుగ్గా మారుతుంది. ఇందులో డైటరీ



ఫైబర్ ఉంటుంది. దీని వల్ల జీర్ణ శక్తి మెరుగ్గా మారుతుంది. దీని వల్ల టాక్సిన్స్ పెరగకుండా ఉంటాయి.

**చియా సీడ్స్ ఫేస్‌మాస్క్**

**చియా సీడ్స్ స్కిన్‌కి ఫేస్‌మాస్క్‌లా కూడా వాడొచ్చు. ?**

**కావాల్సిన పదార్థాలు**

2 టేబుల్ స్పూన్స్ చియా సీడ్స్
1 టేబుల్ స్పూన్ తేనె
అరకప్పు పెరుగు
1 టీస్పూన్ నిమ్మరసం

తయారీ విధానం

చియా సీడ్స్‌ని నీటిలో వేసి 10 నిమిషాల పాటు ఉంచి జెల్లీలా అయ్యేవరకూ ఉంచండి. ఇందులోనే తేనె, పెరుగు, నిమ్మరసం వేసి కలపాలి. దీనిని ముఖానికి రాసి 15 నిమిషాల పాటు ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీనిని గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. దీంతో డెడ్ స్కిన్ సెల్స్ పోతాయి, పోర్స్ క్లీన్ అవుతాయి. స్కిన్ హైడ్రేట్ అవుతాయి. స్కిన్ తాజాగా మారుతుంది. డీటాక్సీఫై అవుతుంది.




NINADAM
MARKET

# 10 శాతానికిపైగా దూసుకెళ్లిన రిలయన్స్


**దిగ్గజ పారిశ్రామిక వేత్త, అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. క్యూ4లో మంచి లాభాల్ని నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ఉండగా.. ఈ స్టాక్ కూడా దూసుకెళ్తోంది. ఇన్వెస్టర్లకు మంచి లాభాల్ని అందిస్తోంది. గతేడాది ఈ సంస్థ భారీ నష్టాల్ని ప్రకటించగా.. ఇప్పుడు లాభాల్లోకి మళ్లింది.**




భారతీయ స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం దూకుడు మీదున్నాయి. భారత్-పాకిస్థాన్ చర్చలకు తోడు.. అమెరికా- చైనా ట్రేడ్ డీల్ చేసుకోవడం మార్కెట్లకు కొత్త ఊపు తెచ్చింది. ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపుతుండగా.. సూచీలు మంచి లాభాల్లో కదలాడుతున్నా యి. సెన్సెక్స్ 2500 పాయిం ట్లకుపైగా పెరగ్గా.. నిఫ్టీ చూస్తే 800 పాయింట్లకుపైగా లాభాల్లో ఉంది. దీంతో చాలా కంపెనీల షేర్లు సోమవారం సెషన్లో.. ఇన్వెస్టర్లకు మంచి లాభాలను అందిస్తున్నాయి. ఇక దిగ్గజ వ్యాపారవేత్త.. రిల యన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అం బానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు ఒక్కసారిగా 10 శాతా నికిపైగా పెరిగాయి.ఈ కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరం, నాలుగో త్రైమాసిక ఫలితాల్లో లాభాలు నమోదు చేయడంతో పాటు, దాని అనుబంధ సంస్థ భారీ సోలార్ పవర్ ఆర్డర్‌ను దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. రిలయన్స్ పవర్ ఈ జనవరి-మార్చి త్రైమాసికంలో రూ. 126 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ. 397. 56 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ, ఈసారి వ్యయాలు గణనీయంగా తగ్గడంతో కంపెనీ లాభాల బాట పట్టింది. ఈ వార్తల నేపథ్యంలో సోమవా రం ఉదయం ట్రేడింగ్‌లో రిలయన్స్ పవర్ షేర్లు ఒక దశలో 13 శాతానికిపైగా పెరిగి రూ. 43.92 వద్ద గరిష్టాన్ని తాకాయి. ప్రస్తుతం 10 శాతానికిపైగా లాభంతో రూ. 42.78 వద్ద ఉంది.

## మహిళలకు సూపర్ గుడ్ న్యూస్..

**నేడు రూ.88వేలకు పడిపోయిన బంగారం ధరలు**




మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ పెళ్లి సీజన్ వచ్చిందంటే గోల్డ్‌కి మరింత గిరాకీ పెరిగి కొనుగోలు కూడా పెరుగుతుంది. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు నిరాశకు గురైతున్నారు. అయితే ఈ రోజు బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.90,450 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధరలపై రూ.1650 తగ్గి రూ.88,800 ఉంది. అలాగే నిన్న రూ.98,680 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధరలపై ఈ రోజు రూ.1800 తగ్గి రూ.96,880 గా ఉంది. ఇక ఇటు వెండి ధరలు రూ.2000 తగ్గి కిలో రూ. 1,09,000గా ఉంది.

**నేటి బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతంటే....**

22 క్యారెట్ల బంగారం ధర - రూ.88,800
24 క్యారెట్ల బంగారం ధర - రూ.96,880
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర %-% రూ.88,800
24 క్యారెట్ల బంగారం ధర %-% రూ.96,880

# భారత్-పాక్ కాల్పుల విరమణ.. స్టాక్ మార్కెట్లకు ఫుల్ జోష్

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గత వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూసిన సంగతి తెలిసిందే. శనివారం ఈ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీంతో భారత్ స్టాక్ మార్కెట్లు పరుగులు పెడుతునా ్నయి. భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. అన్ని రంగాలూ లాభాల్లో కదలాడుతున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 2000 పాయింట్లకు పైగా లాభంలో ఉంది. నిఫ్టీ కూడా అదే బాటలో నడుస్తోంది.గత శుక్రవారం ముగింపు (79, 454)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 800 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరిన్ని లాభాలను ఆర్జించింది. 2000 పాయింట్లకు పైగా



లాభంలో కొనసాగుతోంది. ప్రస్తుతం ఉదయం 10:05 గంటల సమయంలో 2223 పాయింట్ల లాభంతో 81,678 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 694 పాయింట్ల లాభంతో 24, 702 వద్ద కొనసాగుతోంది. అమెరికా-చైనా మధ్య కూడా టారిఫ్ చర్చలు సానుకూలంగా ముగిసినట్టు వార్తలు వస్తుండడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది.

సెన్సెక్స్‌లో హెచ్ఎఫ్‌సీఎల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎస్కార్ట్స్ కుబాటా, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. సన్‌ఫార్మా, దివీస్ ల్యాబ్స్, గ్లెన్‌మార్క్, సోలార్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1699 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 1566 పాయింట్ల లాభంతో ఉంది.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలి
- మంగళవారం,శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ
- ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి
- పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన



.పెద్దపల్లి, మే 12 (నినాదం న్యూస్): పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాల యంలో పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగ స్వామ్యం చేయాలని అన్నారు. తడిచెత్త, పొడిచెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహ నాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు,లోతట్టు ప్రాంతా లు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు.వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ,డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్,చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుం డా చూసుకోవాలని అన్నారు.పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరించడం జరుగుతుందని,మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని,ప్రజలు దీనిని గమనిం చాలని,వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అం దించాలని కలెక్టర్ తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డు అధికారులు వారి పరిధి లో తడి చెత్త,పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సి పాలిటీ సహకరి స్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు.ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని,నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని,రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు.పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని,అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి బాటలు

## - మండల విద్యాధికారి ప్రభాకర్



.ధర్మారం మే 12 (నినాదం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో ప్రగతికి బా టలని ఈ సంవత్సరం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలే అందుకు తార్కానమని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ఈరోజు ధర్మారం ఉన్నత పాఠశాలలో కొలుములు దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 98 శాతం ఎస్ఎస్సి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మండల వ్యాప్తంగా 36 మంది 500 పైగా మార్కులు సాధించటం గర్వకారణం అని, అలాగే నాణ్యతతో కూడిన విద్యను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందించడం వల్లనే విద్యార్థులు ఈ విధంగా మార్కులు సాధించారని అన్నారు. మండల పరిధిలో నలుగురు విద్యార్థులకు క్యాష్ ప్రైస్ కొలుములదామోదర్ యాదవ్ (ఎన్నారై ) అందించారు వారి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు కూడా శాలువాలతో సన్మానించారు. తర్వాత విజయానికి సంకేతంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పత్తిపాక ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇరవేణి రాజకుమార్ కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రామన్న సత్యం వసంత మాలతి విటల్ అరుణ నాగరాజు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



.మంచిర్యాల ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్రావుపేట గ్రామానికి చెందిన కాసిపాక లక్ష్మి తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉందని, తాను ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం రాజీవ్నగర్కు చెందిన బొడ్డు భీమన్న తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సత్తయ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉ ందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని తన తల్లి పేరిట పట్టా మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట, ముల్కల్ల, వేంపల్లి గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తాము గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామాలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన చల్ల రాజు తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమి నుండి కొంత భాగం గొల్లవాగు కాలువలో పోయిందని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెద్దపల్లి వార్డుకు చెందిన కుసనపల్లి అన్నపూర్ణ తాను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్నానని, కూలీ పని చేసే తన భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లుగా చూపించడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాలెం భాగ్యలక్ష్మి తమ మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో గతంలో ఉన్న పిల్ల కాలువను కొందరు రైతులు పూడ్చి వేసి భూమి సాగు చేస్తున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం వెంకాయిపల్లి గ్రామానికి చెందిన దాగం లక్ష్మి తన మామ పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిలో తాము 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి నూతన పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని గద్దెరాగడి ప్రాంతవాసులు తమ కాలనీలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఇందూరి పవన్సాయి తనకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల ను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు పట్టివేత

.మంచిర్యాల ప్రతినిధి, మే 12, (నినాదం న్యూస్) శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఉపరితల గనిలో బోర్ మోటార్ కాపర్ కేబుల్ ని దొంగిలించేందుకు వచ్చిన దొంగలను ఎంటిఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.ఇందారం ఉపరితల గని చెక్ పోస్ట్ కు సమీపంలో గల 350 హెచ్పి బోర్ మోటార్ గత 5 రోజుల క్రితం పాడవడంతో బోర్ లో నుండి మోటర్ ని బయటకు తీశారు.బోర్ మోటార్ తో పాటు దానికి ఎస్డిఎల్ కాపర్ కేబుల్ ఉండడంతో దానిపై దొంగల కన్ను పడింది.ఎలాగైనా కాపర్ కేబుల్ ని దొంగిలించాలనే గత మూడు రోజుల నుండి దొంగలు రెక్కి నిర్వహిస్తున్నారు.దొంగలు రెక్కీ నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి ఎంటీఎఫ్ సిబ్బంది ఐన జమ్మేదార్ నాగమల్లేశ్వరరావు, బట్టు వెంకటేష్,ఒడ్డే తిరుపతి లతో ప్రత్యేకంగా నిఘా పెట్టించడం జరిగింది. ఆదివారం మూడవ షిఫ్ట్ లో ముగ్గురు దొంగలు పులి భరద్వాజ్,బడుగు శ్రీకాంత్, సొత్కు మల్లేష్ లు బోర్ మోటర్ కాపర్ కేబుల్ దగ్గరికి చేరుకోగానే అక్కడే సమీపంలో ఉన్న ఎంటిఎఫ్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.దొంగలు చెట్లపొదల్లో దాచిన బైక్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.గతంలో కూడా నిందితులు స్క్రాప్,కాపర్ ను దొంగిలించినట్లు సమాచారం ఇచ్చారు.రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండి దొంగలను పట్టుకున్న ఎంటిఎఫ్ సిబ్బందిని ఏరి యా జిఎం ఎం శ్రీనివాస్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి లు అభినందించారు.జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జైపూర్ ఎస్ఐ తెలిపారు.



# జైపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

## -ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి సెంటర్లను క్లోజ్ చేయాలి



.చెన్నూర్ మే 12 (నినాదం న్యూస్): జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పర్యటించారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, ఇందారంలో సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. శెట్టిపల్లి, నర్సింగాపూర్, కుం దారం, వేలాల,కిష్టాపూర్, పౌనూర్,శివారం అన్ని ఏజెన్సీల ప్యాడి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే మినులకు తరలించాలని సూచించారు.అమాలి కూలీలు మూడు షిఫ్టులుగా పని చేయాలని తెలిపారు. హమాలి కొరత ఉంటే బయటి ప్రాంతం నుండి కూలీల ఏర్పాట్లు చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. పాడి సెంటర్లలో ఈనెల 20 వరకు ధాన్యం కొనుగోలు పనులు పూర్తి చేసి త్వరగా సెంటర్లను క్లోజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనజా రెడ్డి, విద్యుత్ ఏ ఈ మనోహర్, ఆర్ ఐ తిరుపతి, ఏపీఎం రాజ్ కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఐకెపి సీసీలు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రతి రోజు 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



పెద్దపల్లి, మే12(నినాదం):
.నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు,గన్ని బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మే 17లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు



.పెద్దపల్లి, మే 12(నినాదం న్యూస్): మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అర్హత ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు,ఐటిఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5,000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

.పెద్దపల్లి, మే12(నినాదం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని,రాష్ట్రం వస్తే ప్రజల బతుకులు మారుతాయని, వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలోని మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎంపీలు , ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించాలని ఆ వినతి లో విజ్ఞప్తి చేశారు.జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశం, చంద్రకళ,బత్తుల శంకర్,కాల్వల తిరుపతి,దామ సదయ్య,నూనె మల్లీశ్వరి ,డొంకన రవీందర్ , కంకటి శ్రీనివాస్ ,మంద భాస్కర్ రామస్వామి పాల్గొన్నారు...

# ముదిరాజులంతా ఐక్యమై హక్కుల సాధనకోసం కృషి చేయాలి



.సుల్తానాబాద్, మే 12(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులం తా ఐక్యంగా ఉండి మన యొక్క హక్కుల సాధన కై కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని ముది రాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముది రాజ్ అన్నారు.సోమవారం సుల్తానాబాద్ మున్సి పల్ పరిధి పూసాల ముదిరాజ్ సంఘం భవనం, పెద్దమ్మ దేవాలయం, ముదిరాజ్ కార్పొరేషన్ చై ర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు,యూనివర్సి టీ నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బొక్క శ్రీనివాస్ ముదిరాజ్,లు సందర్శించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం వైస్ ప్రెసిడెంట్చొప్పరిశ్రీనివాస్,ఆధ్వర్యం లో వారికి స్వాగతం పలికి అనంతరం శాలువుల తో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కా ర్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మా ట్లాడుతూ గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చా యి కానీ ఏనాడు ముదిరాజు లను పట్టించుకున్న పా పాన పోలేదని అన్నారు. తెలుగుదేశం,కాంగ్రెస్, బి ఆర్ఎస్, ముదిరాజులను బిసి ఏ నుండి బీసీఏ కు మార్చుటకై వాగ్దానంచేసిమరిచారని అన్నారు. నే డు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన కూడ ఇప్పటివరకు అమలు చేయలేదని,మన జా తికి రావలసిన హక్కులు కచ్చితంగా వస్తాయని దాని కోసం ముదిరాజులంతా ఏకతాటిపై రావాలని అ న్నారు.ఇతర సంఘాల మాదిరిగానే మన సంఘం కూడా ఐక్యమత్యంగా ఉండి మన హక్కులను సా ధించుకోవాలని అన్నారు.అనంతరం మాజీ ప్రభు త్వ హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు మాట్లా డుతూ మత్స్యకారుల కేసులపై హైకోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు వాదించేందుకు లాయర్ గా త నకు అవకాశాలు వచ్చాయని, రెండు వేల తొమ్మి ది సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన జీవో, జీవో నెంబర్ పదిహేను ప్రకారం ముదిరాజు లను బిసి-డి నుం డి బీసీ-ఏ కు మార్చుటకు ఎంతో కృషిచేసినప్ప టికీ మన జాతిపై కుట్రతో కొందరు కావాలని ఉ న్నదా న్యాయస్థానంలో కేసు వేశారని తెలిపారు. గుర్రాల మల్లేశం మాట్లాడు తూ పూసాల గ్రామంలో ఐదు వందల ముదిరాజ్ కుటుంబాలు, రెండు వేల జనాభా కలిగి ఉన్న ము దిరాజ్ సంఘం కళ్యాణ మండపమునకు అసం పూర్తిగా నిధులు సరిపడకపోవడంతో నిలిచిపోయిన పనులకు నిర్మాణం చేపట్టుటకు కార్పొరేషన్ నుండి నిధులు ఇప్పించగలరని కోరారు.మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మ త్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రె సిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్ పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



.పెద్దపల్లి,మే12(నినాదం న్యూస్): అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి బోరు వితరణ

## -తన సొంత ఖర్చుతో బోరు వేయించిన మాజీ సర్పంచ్

## -ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



.గోదావరిఖని మే 12 (నినాదం న్యూస్) : పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం పొట్యాల గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడికి ఒక బోరు కావాలని ముదిరాజులు పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్ ని అడగగా వారు సానుకూలంగా స్పందించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్ వారి దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశానుసారం తన సొంత ఖర్చులతో సుమారు 40 వేయిలు వెచ్చించి సోమవారం బోరు వేయించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ హాజరై ముదిరాజు కులస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జవాన్‌ల సేవలు మరవలేనివి

## -మాజీ సర్పంచ్ ఐల రమేష్

## -మురళి నాయక్‌కు సుల్తానాబాద్ వాకర్స్ ఘన నివాళులు



. సుల్తానాబాద్, మే 12(నినాదం న్యూస్): దేశ రక్షణ కోసం జవాన్ల సేవలు మరవలేనిదని సుల్తా నాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సోమవారం సుల్తానా బాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన వీర జ వాన్ మురళి నాయక్ కు వాకర్స్ఆధ్వర్యం లో ని వాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని వాకర్స్ అందరు కలిసి భగవంతుని ప్రార్థిం చారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సాను భూ తి తెలిపారు .ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవా దుల తో పోరాడుతూ, దేశ రక్షణకు సేవలందించి న ఏపీకి చెందిన అగ్ని వీర్ మురళి నాయక్ మృతి చెందడం బాధాకరమన్నారు , దేశం కోసం ప్రతి పౌరుడు సైనికుల పని చేయాలన్నారు, పాక్ ఉగ్ర వాదులను ఎదుర్కోవడంలో దేశ రక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు, ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ , కొమురవెల్లి భాస్కర్ , చొప్పరి సుమన్ పలువురు ఉన్నారు.

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

- నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన మంత్రి సీతక్క



**మంగపేట, మే12 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనగకుంట గ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి యద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరతగతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరవ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చీమలపాటి మహేందర్ జీ, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ బి. భద్రు, ఇంచార్జ్ ఎంపీఓ కే.కిషోర్ కుమార్, నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పోరిక రూప్ సింగ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

- 9 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్‌ల ఏర్పాటు
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, మే12(నినాదం న్యూస్) :** నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, తిరుమలాయ పాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా ఊయల

- క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మే 12(నినాదం న్యూస్) :** అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం ఎంసీహెచ్ లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయ లను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించిన ప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాల నుకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివ రించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

NINADAM CINEMA

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్



టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.

# బెంజ్ సినిమాలో ప్రియామోహన్



లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబో తున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

## ఎన్టీఆర్ -నీల్ సినిమాలో


# శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు బాలీవుడ్‌తో పాటు ఇటు సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ సినిమాతో భారీ హిట్ అందు కుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగు తుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు చెబుతున్నారు.

## నందమూరి కుటుంబంలో

# మరో తారకరామారావు



నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ ఇవ్వబో తున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

# పాన్ ఇండియా పేరుతో వంచన

## - అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741